మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక

Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY
AP State General Secretary
MALAMAHANADU
AP State Joint Secretary
National Consumer Right Commission
Founder & Chairman
Swarna Sagaram Foundation
9440352036
9666038944
vkdvijay09@gmail.com

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 04 | పేజీలు : 12 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | మంగళవారం 4 ఫిబ్రవరి 2025 | వెల : 2-00



## రైల్వే బడ్జెట్‌లో రాష్ట్రానికి 9,417 కోట్లు


- తెలుగు రాష్ట్రాలకు భారీగా కేటాయింపులు
- సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తాం
- రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్
- తెలంగాణ నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు నడుపుతాం
- కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నాం
- 2026 లోపు దేశమంతా కవచ్ టెక్నాలజీని అందుబాటులోకి తెస్తాం

# ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేలా చర్యలు

- సంపద దోచుకునేవాళ్లు కాదు.. పంచేవాళ్లు కావాలి
- కేంద్రం నుంచి ఏపీకి నిధులు ఎలా తెచ్చుకోవాలో మాకు తెలుసు
- కేంద్ర బడ్జెట్ లో ఏపీ పేరు ప్రస్తావించలేదని ప్రతిపక్షాల విమర్శలకు సమాధానం ఇదే
- అభివృద్ధి ఎవరు చేస్తారో వారికే ఓటు వేయాలని డిల్లీ ప్రజలకు విజ్ఞప్తి
- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు

స్వర్ణసాగరం ఢిల్లీ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధులే లక్ష్యంగా సీఎం నారా చంద్రబాబునాయుడు ఇవాళ(సోమవారం) 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగడియాతో భేటీ అయ్యారు. ఈ సమావేశం సుమారు రెండు గంటలపాటు జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. తొలుత 45 నిమిషాల అనుకున్న భేటీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పరిణామాలు, ప్రస్తుతం చేపట్టాల్సిన చర్యలపై రెండు గంటల పాటు చర్చ జరిగింది. ఏపీ ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల వైసీపీ దుష్పరిపాలన, పలు రంగాల - మిగతా3లో






ఏపీకి నటుడు సోనూసూద్

## 4 అంబులెన్స్‌లు

- 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' ద్వారా అందజేత
- అభినందించిన సీఎం చంద్రబాబు
- ఏపీ సీఎం చంద్రబాబును కలిసి అంబులెన్స్‌లను విరాళంగా ఇచ్చిన సోనూ సూద్
- అమరావతి వచ్చిన సోనూ సూద్
- చంద్రబాబుతో మర్యాదపూర్వక భేటీ

స్వర్ణసాగరం అమరావతి

ముఖ్యమంత్రి చంద్రబాబును సినీ నటుడు, 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' వ్యవస్థాపకుడు సోనూసూద్ సోమవారం అమరావతిలోని సచివాలయంలో కలిశారు. ఏపీ ప్రభుత్వానికి సోనూసూద్ ఫౌండేషన్ నాలుగు అంబులెన్స్‌లను అందించింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును కలిసిన సోనూసూద్.. ఫౌండేషన్ అంబులెన్స్‌లను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించారు. అనంతరం నాలుగు అంబులెన్స్‌లను సీఎం ప్రారంభించారు. మర్యాద పూర్వకంగా తనను కలవడానికి వచ్చిన సోనూసూద్‌ను ఈ సందర్భంగా చంద్రబాబు అభినందించారు.



## నా అమెరికా పర్యటనపై రాహుల్ వ్యాఖ్యలు నిరాధారం

- రాహుల్ మాటల్లో ఎంతమాత్రం వాస్తవం లేదు
- బైడెన్ అడ్మినిస్ట్రేషన్‌లోని సెక్రటరీ, ఎన్ఎస్ఏను కలిసేందుకు వెళ్లాను
- ఆ తర్వాత మన కాన్సుల్ జనరల్ సమావేశానికి అధ్యక్షత వహించాను
- కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్

### దేశంలో మకాం వేసిన చైనా

- కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ
- 'మేక్ ఇన్ ఇండియా' ఆలోచన మంచిదే అయినా దానిని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది
- ఉత్పత్తి రంగంలో భారత్ నిలదొక్కుకోలేకపోయింది
- అందువల్లే చైనా ఇక్కడ మకాం వేసింది

## నా పోరాటం ఆగదు.. వారిని వదలను



- రఘురామఅసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు
- ఎమ్మెల్యే ఎవరైనా 60 రోజులపాటు లీవ్ అడగకుండా సభకు రాకుంటే.. అనర్హత పడుతుందని
- ప్రజా ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని నమ్ముతున్నా
- దోషులకు శిక్ష పడుతుందనే సంపూర్ణ విశ్వాసం ఉంది
- ప్రభుత్వానికి తాను ఒక బాధితుడిగా పిర్యాదు చేశా

# ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తాం



- ప్రైవేటు పాఠశాలలకు గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి నారా లోకేశ్
- ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి లోకేశ్ సమావేశం
- ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తాం
- ప్రైవేటు పాఠశాలల గుర్తింపు గడువును పదేళ్లకు పెంచుతామని వెల్లడి
- గత వైసీపీ ప్రభుత్వ అసమర్థత వలన లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు తరలివెళ్లారు

స్వర్ణసాగరం అమరావతి

ఏపీలోని ప్రైవేటు పాఠశాలలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తియ్యని కబురు చెప్పారు. రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల గుర్తింపు గడువును పదేళ్లకు పెంచుతామని వెల్లడించారు. ఉండవల్లిలోని నివాసంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులు, యాజమాన్యాలతో మంత్రి నారా లోకేశ్ నేడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పోటీ పడదాం... అందరం కలిసి విద్యావ్యవస్థను బలోపేతం చేద్దాం అని పిలుపునిచ్చారు. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలైంది. విద్యాశాఖ మంత్రిగా నాపై పవిత్ర బాధ్యత ఉంది. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తాం. గత వైసీపీ ప్రభుత్వ అసమర్ధత - మిగతా3లో

## పిల్లల భవిష్యత్తును ఆప్ నాశనం చేస్తోంది

- చెట్టు కింద విద్యార్థులతో మోదీ ముచ్చట్లు..
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- విద్యార్థుల భవిష్యత్తు కంటే సొంత ప్రతిష్టను పెంచుకునేందుకే ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని
- సరైన రిజల్ట్స్ రాకపోతే ప్రభుత్వం పరువు పోతుందని వారు భావిస్తున్నారు
- ఇది విద్యావ్యవస్థలో నిజాయితీ లోపించడమే అవుతుంది



మీ కలం - సామాన్యుడి బలం
RNI No : APTEL/2020/15906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# రైల్వే బడ్జెట్‌లో రాష్ట్రానికి 9,417 కోట్లు



సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. సోమవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ నుండి మరిన్ని వందే భారత్ రైళ్లను నడుపుతామని తెలిపారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని, కొన్ని పనులకు అనుమతులు రావాల్సి ఉన్నందున ఆలస్యమవుతోందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమైన స్టేషన్ల పరిధిలో రక్షణ వ్యవస్థ కవచ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. 2026లోపు దేశమంతా కవచ్ టెక్నాలజీ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర రైల్వే, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. ముఖ్య స్టేషన్ల పరిధిలో కవచ్ టెక్నాలజీని వేగంగా ఏర్పాటు చేస్తున్నామని, త్వరలో అన్ని చోట్ల పూర్తిచేస్తామని తెలిపారు. అలాగే.. సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. రైల్వే బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకు కేటాయింపులు జరిగాయని తెలిపారు. ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో సోమవారం అశ్విని వైష్ణవ్ మాట్లాడారు. త్వరలో దేశవ్యాప్తంగా 100 అమృత్ భారత్ రైళ్లు కూడా వస్తాయని అశ్విని వైష్ణవ్ తెలిపారు. 200 వందే భారత్ రైళ్లు కూడా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. మొత్తం రైల్వే నెట్‌వర్క్‌లో ఆటోమేటిక్ రైలు రక్షణ టెక్నాలజీ కవాచ్‌ను అమలు చేస్తామని తెలిపారు. 2026 నాటికి కవాచ్ వ్యవస్థను దేశవ్యాప్తంగా అమలు చేస్తామని.. రైల్వే భద్రత కోసం ఎన్నో సంస్కరణలు చేపట్టినట్లు తెలిపారు. ఇండియన్ రైల్వే కోసం 2.52 లక్షల కోట్లను కేంద్ర బడ్జెట్‌లో కేటాయించినట్లు తెలిపారు. తెలంగాణలో 1,026 కిలోమీటర్ల మేరకు కవచ్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 2026 నాటికి దేశమంతటా కవచ్ టెక్నాలజీ అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇందులో భాగంగా సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ నుంచి ఐదు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో అన్ని రైల్వే లైన్ల విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయని ఆయన తెలియజేశారు. పేదల కోసం తాము నమో భారత్ రైళ్లను నడుపుతున్నామని, త్వరలో దేశమంతటా దాదాపు వంద నమో భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన వెల్లడించారు. రైల్వేబడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు రూ.9,417 కోట్లు కేటాయింపులు జరిగాయని తెలిపారు. ఏపీలో రూ.84,559 కోట్ల పనులు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు.. అలాగే.. ఏపీలో 73 రైల్వేస్టేషన్లు అభివృద్ధి చేస్తున్నామని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. 1560 కి.మీ.కొత్త రైల్వేలైన్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఏపీకి యూపీఏ హయాం కంటే.. ఎక్కువ నిధులను కేటాయించినట్లు తెలిపారు. ఏపీకి 11 రెట్ల కేటాయింపులు పెరిగాయని వివరించారు. ఇక రైల్వే బడ్జెట్‌లో తెలంగాణకు రూ.5337 కోట్లు నిధులు మంజూరు చేశామని అశ్విని వైష్ణవ్ తెలిపారు. కాజీపేటలో రైల్వేప్రొడక్షన్ యూనిట్ ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటి వరకు తెలంగాణకు రూ.41,677 కోట్లు మంజూరు చేసినట్టు చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా 1326కి.మీ కవచ్ టెక్నాలజీ పనిచేస్తోందని తెలిపారు.

# పిల్లల భవిష్యత్తును ఆప్ నాశనం చేస్తోంది



**న్యూఢిల్లీ:** విద్యార్థుల భవిష్యత్తు కంటే సొంత ప్రతిష్టను పెంచుకునేందుకే ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తును ఆప్ నాశనం చేస్తోందని అన్నారు. ఢిల్లీ విద్యార్థులతో మోదీ సోమవారంనాడు ముఖాముఖీ సంభాషించారు. ఆప్ విద్యా విధానంపై విమర్శలు గుప్పించారు. "తొమ్మిదవ తరగతి దాటి చదివేందుకు ఢిల్లీ పాఠశాలల్లో విద్యార్థులను వాళ్లు (ఆప్ ప్రభుత్వం అనుమతించడం లేదని విన్నాను. పాస్ గ్యారెంటీ అనుకున్న వాళ్లనే పైతరగతులకు పంపిస్తున్నారని తెలిసింది. సరైన రిజల్ట్స్ రాకపోతే ప్రభుత్వం పరువు పోతుందని వారు భావిస్తున్నారు. ఇది విద్యావ్యవస్థలో నిజాయితీ లోపించడమే అవుతుంది" అని విద్యార్థులతో ప్రధాని అన్నారు. 9,11 తరగతుల్లో ఫెయిలవుతున్న విద్యార్థుల సంఖ్య అధికంగా ఉందంటూ గతంలో పలు కథనాలు వచ్చిన నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

**అభివృద్ధి గాలులు వీస్తున్నాయి..**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం ముగియనుండటంతో ప్రధానమంత్రి గత కొద్దిరోజులుగా వరుస ర్యాలీల్లో పాల్గొంటూ ప్రజలు మార్పు కోరుకుంటు న్నారంటూ ప్రచారం సాగించారు. ఆదివారంనాడు ఆర్కే పురం ర్యాలీలో వసంత పంచమి రాకతో వాతావరణంలో కొత్త ఉత్సాహం కనిపిస్తోందని, ఢిల్లీలో మరికొద్ది రోజుల్లో అభివృద్ధి గాలులు వీచనున్నాయని అన్నారు. ఈసారి ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం రాబోతోందన్నారు. ఆప్ ప్రభుత్వం 11 ఏళ్లు వృథా చేసిందని, ఢిల్లీ ప్రజలకు సేవ చేసే ఒక్క అవకాశం తమకు ఇవ్వాలని ఆయన కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఎలాంటి సమస్య పరిష్కారానికైనా తాను వెనుకాడేదని లేదని హామీ ఇచ్చారు. ఢిల్లీలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం వస్తే ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబాల్లో వెలుగులు నిండుతాయని అన్నారు. ఒక్క మురికివాడను కూడా కూల్చే ప్రసక్తి లేదని, మురికివాడల్లో నివసించే వారికి కేవలం రూ.5కే పూర్తి పోషకాహారం అందిస్తామని, ఆటోడ్రైవర్లు, డొమిస్టిక్ వర్కర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, ప్రస్తుతం అమల్లో ఉన్న పథకాలను కొనసాగస్తామని హామీ ఇచ్చారు. 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడతాయి.

# 'శీష్ మహల్'ను తెరుస్తాం: అమిత్‌షా



న్యూఢిల్లీ: కోట్లాది రూపాయల ప్రజాధనంతో అరవింద్ కేజ్రీవాల్ నిర్మించిన "శీష్ మహల్" ను ప్రజా సందర్శన కోసం తెరుస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా హామీ ఇచ్చారు. రూ.51,000 కోట్ల ప్రజాధనంతో అద్దాలమేడ (శీష్ మహల్)ను కేజ్రీవాల్ నిర్మించారని అన్నారు. జాంగ్‌పుర అసెంబ్లీ నియోజకవర్గంలో సోమవారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో అమిత్‌షా మాట్లాడుతూ, కేజ్రీవాల్‌కు ఒక ఇల్లుతో సంతృప్తి లేకనే 'అద్దాలమేడ' నిర్మించుకున్నారని చెప్పారు. "ముఖ్యమంత్రి అయ్యాక ఇల్లు కానీ, కారు కానీ, సెక్యూరిటీ కానీ తీసుకోనని 2013లో కేజ్రీవాల్ చెప్పారు. అయితే ఆ తర్వాత కారు, బంగ్లా తీసుకున్నారు. ఒక బంగ్లాతో ఆయనకు తృప్తి కలగలేదు. దాంతో శీష్ మహల్ నిర్మించారు. అందుకైన రూ.51,000 కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయి? అదంతా ఢిల్లీ ప్రజలకు చెందిన సొమ్ము. శీష్ మహల్‌ను ప్రజాసందర్శన కోసం ఉంచుతామని నేను వాగ్దానం చేస్తున్నారు. కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడిన కేజ్రీవాల్‌కు తిరిగి ఓటు వేసి అధికారం కట్టబెట్టాలా?" అని అమిత్‌షా ప్రశ్నించారు.

ప్రతాప్‌గంజ్ ప్రజలను మోసం చేసిన సిసోడియా

ప్రతాప్‌గంజ్ ప్రజలను మాజీ ఉమ ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా మోసం చేశారని అమిత్‌షా ఆరోపించారు. తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మోసం చేయడంతో ఎక్కడ ప్రజలు నిలదీస్తారో అనే భయంతో ఆయన ప్రతాప్ గంజ్ నియోజకవర్గాన్ని వదిలిపట్టి జాంగ్‌పురకు వెళ్లిపోయారని అన్నారు. ఇదే సిసోడియా డిప్యూటీ సీఎంగా ఆలయాలు, స్కూళ్లు, గురుద్వారాల సమీపంలో లిక్కర్ దుకాణాలు తెరిపించారని, దేశంలోనే ఒక లిక్కర్ స్కామ్‌లో జైలుకు వెళ్లిన ఏకైక విద్యాశాఖ మంత్రి ఆయనేనని విమర్శించారు. బడే మియా (కేజ్రీవాల్) చోటో మియా (సిసోడియా) కలిసి ఢిల్లీ ప్రజలను వంచించారని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సోమవారంతో ముగియనుంది. ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడతాయి.


# సీఈసీకి బీజేపీ ఆఫర్ : కేజ్రీవాల్ తీవ్ర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** అసెంబ్లీ ఎన్నికల ప్రచారం మరి కొద్ది గంటల్లోనే ముగియాల్సి ఉన్న తరుణంలో భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌పై ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీకి సీఈసీ లొంగిపోవడం చూస్తుంటే ఎన్నికల కమిషన్ తన అస్థిత్వం కోల్పోయినట్టు కనిపిస్తోందని అన్నారు. ఈ నెలాఖరులతో సీఈసీ రిటైర్ అవుతుండటంతో ప్రజల మనసుల్లో ఇలాంటి ఎన్నో ప్రశ్నలు తలెత్తుతున్నాయని చెప్పారు. "రిటైర్మెంట్ తరువాత ఆయనకు ఏ పోస్ట్ ఆఫర్ చేశారు, గవర్నర్ పోస్టా, రాష్ట్రపతి పోస్టా? ఏ పోస్ట్ కావచ్చు?" అని మీడియాతో మాట్లాడుతూ కేజ్రీవాల్ అన్నారు. "రాజీవ్ కుమార్‌ను ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాను. మీ బాధ్యతలను మీరు న్యాయబద్ధంగా నిర్వర్తించండి. పదవి కోసం పాకులాడవద్దు. మీ పదవీకాలం చివర్లో దేశాన్ని, దేశ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయవద్దు" అని కేజ్రీవాల్ కోరారు. న్యూఢిల్లీ నియోజకవర్గంలో డబ్బులు పంచుతున్నారంటూ బీజేపీ ప్రత్యర్థి పర్వేష్ వర్మపైన కేజ్రీవాల్ ఇటీవల ఆరోపించారు. ఇంత జరుగుతున్నా ఎన్నికల కమిషన్ చేష్టలుడిగి చూస్తోందని అన్నారు. ఆప్ కార్యకర్తలను ప్రచారం చేయకుండా బీజేపీ అడ్డుకుంటోందని, దాడులు చేస్తోందని ఆరోపించారు. న్యూఢిల్లీ నియోజకవర్గానికి ప్రత్యేక పరిశీలకులను నియమించాలని ఎన్నికల కమిషన్‌కు లేఖ రాశారు. న్యూఢిల్లీ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ ఉంది. ఆప్ అభ్యర్థిగా కేజ్రీవాల్ పోటీలో ఉండగా, బీజేపీ నుంచి పర్వేష్ వర్మ, కాంగ్రెస్ నుంచి సందీప్ దీక్షిత్ పోటీ పడుతున్నారు.



ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడతాయి.

## నా అమెరికా పర్యటనపై రాహుల్ వ్యాఖ్యలు నిరాధారం



**న్యూఢిల్లీ:** డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారానికి ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించాలని కోరేందుకు గత డిసెంబర్‌లో తాను అమెరికా వెళ్లినట్టు రాహుల్ గాంధీ లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలను కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఖండించారు. రాహుల్ మాటల్లో ఎంతమాత్రం వాస్తవం లేదన్నారు. ఉద్దేశపూర్వకంగానే ఆయన అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని తప్పుపట్టారు. "2024 డిసెంబర్‌లో నా అమెరికా పర్యటనపై విపక్ష నేత అవాస్తవాలు మాట్లాడారు. బైడెన్ అడ్మినిస్ట్రేషన్ లోని సెక్రటరీ, ఎన్ఎస్ఏను కలిసేందుకు వెళ్లాను. ఆ తర్వాత మన కాన్సుల్ జనరల్ సమావేశానికి అధ్యక్షత వహించాను. ఏ దశలోనూ ప్రధానమంత్రికి ఆహ్వానం విషయంపై చర్చ జరగలేదు. మన ప్రధాని సహజంగా అలాంటి ఈవెంట్లకు వెళ్లరనే విషయం అందరికీ తెలిసిందే. ప్రత్యేక ప్రతినిధులనే భారత్ పంపుతుంటుంది. రాహుల్ రాజకీయ ఉద్దేశాలతో ఇలాంటి వ్యాఖ్యలు చేసి ఉండొచ్చు. కానీ ఇలాంటి వ్యాఖ్యలు విదేశాల్లో మన దేశ ప్రతిష్టకు భంగం కలిగిస్తాయి" అని జైశంకర్ అన్నారు.

**రాహుల్ ఏమన్నారు?**

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి నరేంద్ర మోదీని ఆహ్వానించాల్సిందిగా కోరేందుకు విదేశాంగ మంత్రి పలుమార్లు అమెరికా వెళ్లారని అన్నారు. మనకంటూ ఒక ఉత్పత్తి వ్యవస్థ, సొంత టెక్నాలజీ ఉంటే అమెరికా అధ్యక్షుడే ఇక్కడకు వచ్చి ప్రధానిని ఆహ్వానిస్తారని వ్యాఖ్యానించారు. దేశంలో ఉత్పత్తి, సాంకేతికరంగాలపై భారత్ పూర్తి స్థాయి దృష్టి పెట్టాలని చెబుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

**తప్పుపట్టిన కిరణ్ రిజిజు**

రాహుల్ గాంధీ వ్యాఖ్యలను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తప్పుపట్టారు. దేశ ప్రధాని గురించి ప్రతిపక్ష నేత ఇలాంటి నిరాధార ఆరోపణలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. రెండుదేశాల మధ్య సంబంధాలకు చెందిన అంశంపై సరైన నిర్ధారణ లేకుండా మాట్లాడటం సరికాదన్నారు. దీనికి వెంటనే రాహుల్ సమాధానిమిస్తూ "మీ ప్రశాంతతకు భంగం కలిగించినందుకు క్షమాపణ చెబుతున్నాను" అన్నారు.

## దేశంలో మకాం వేసిన చైనా



**న్యూఢిల్లీ:** ఉత్పత్తి ఆధారిత దేశంగా భారత్ విఫలమై దానిని చైనాకు అప్పగించిందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. 'మేక్ ఇన్ ఇండియా' ఆలోచన మంచిదే అయినా దానిని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై లోక్‌సభలో సోమవారంనాడు చర్చ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ, ఉత్పత్తి రంగంలో భారత్ నిలదొక్కుకోలేకపోయిందని, అందువల్లే చైనా ఇక్కడ మకాం వేసిందని అన్నారు. ఇప్పటికైనా తయారీ రంగంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాల్సి ఉందన్నారు. సమాజంలో సామాజిక ఉద్రిక్తతలు పెరుగుతున్నాయని తెలిపారు. చైనా దిగుమతుల ప్రభావంపై భారతీయ యువత ఆందోళనకు కారణమవుతోందని, ఇందువల్ల ఎదురయ్యే సమస్యలను గుర్తెరిగి ఉత్పత్తిరంగంపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. 'మేక్ ఇన్ ఇండియా' ఐడియా మంచిదే అయినా దాని ఫలితం కళ్లముందే ఉందన్నారు. 2014లో జీడీపీలో 15.3 శాతంగా ఉన్న మ్యాన్యుఫ్యాక్చరింగ్.. ఇవాళ 12.6 శాతంగా ఉందని, గత 60 ఏళ్లలో ఇది అత్యంత కనిష్టమని చెప్పారు. ప్రధానమంత్రిని తాను తప్పుపట్టడం లేదని, ఆయన ప్రయత్నించడం లేదని కూడా చెప్పనని, ఆయన ప్రయత్నించినా విఫలమయ్యారని చెప్పగలనని అన్నారు. చైనా జోక్యంపై రాహుల్ మరింత వివరిస్తూ, ప్రస్తుతం ఇండియాలో చైనీయులు ఉన్నారని, కానీ ప్రధాని దానిని తోసిపుచ్చుతున్నారని, అయితే ప్రధాని వాదనపై ఆర్మీ ఏకీభవించడం లేదని అన్నారు. "మొబిలిటీలో మార్పులకు నాలుగు టెక్నాలజీలు ప్రధానం. ఎలక్ట్రిక్ మోటార్స్, బ్యాటరీస్, ఆప్టిక్స్, వాటన్నింటికంటే టాప్‌లో ఏఐ ఉంటాయన్నారు. ఏఐ గురించి మాట్లాడేటప్పుడు అది సొంత ఏఐ కాకపోతే దానికి అర్థం లేదు. ఎందుకంటే అది డాటాపై ఆపరేట్ అవుతుంది. ఇవాళ మనం డాటాను చూస్తే, ప్రొడక్షన్ సిస్టమ్ నుంచి వచ్చే ప్రతి సింగిల్ డాటా చైనాదే" అని రాహుల్ అన్నారు.దేశంలోని యువతకు ఉద్యోగాలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వలేకపోతోందని రాహుల్ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం ప్రతి ఏటా ఒకేలా ఉంటోందని కూడా ఆయన వ్యాఖ్యానించారు.

## ఆ ప్రభుత్వం వాహనదారులకు షాక్.. ఇలా చేస్తే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు!



ట్రాఫిక్ నిబంధనలపై బెంగళూరు ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పిస్తూనే ఉన్నారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. అయితే కొందరు ట్రాఫిక్ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. అలాంటి వారిపై బెంగళూర్ ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝులిపిస్తున్నారు. ట్రాఫిక్ జామ్ కారణంగా ఫుట్‌పాత్‌పై వెళ్లే వారిపై కొత్త అస్త్రాన్ని ప్రయోగించాలని నిర్ణయించారు. అలాగే ఫుట్‌పాత్‌లపై వాహనాలు నడిపే వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్‌ను సస్పెండ్ చేయాలని పోలీసులు నిర్ణయించారు. పాదచారుల భద్రత కోసం ట్రాఫిక్ పోలీసులు ఈ నిబంధనను అమలు చేశారు. గతంలో ఫుట్‌పాత్‌లపై వాహనాలు నడిపితే ట్రాఫిక్ పోలీసులు జరిమానా విధించేవారు. జరిమానా విధించినప్పటికీ, వాహనదారులు మాత్రమే మళ్లీ ఫుట్‌పాత్‌లపైనే నడుపుతున్నారు. దీంతో బెంగళూరు ట్రాఫిక్ పోలీసు ఉన్నతాధికారులు సమావేశమై డ్రైవింగ్ లైసెన్స్‌ను సస్పెండ్ చేయాలని నిర్ణయించారు. మొదటిసారి నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా విధిస్తారు. పదే పదే పట్టుబడితే లైసెన్స్ సస్పెండ్ చేయనున్నట్లు ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. అందుకే ఇక నుంచి ఫుట్‌పాత్‌పై డ్రైవింగ్ చేసే ముందు ఆలోచించాలని ట్రాఫిక్ పోలీసులు సూచిస్తున్నారు. అయితే ఫుట్‌పాత్‌పై ఎక్కువగా బైక్‌లను నడుపుతున్నట్లు గుర్తించారు ట్రాఫిక్ పోలీసులు.

**రూ.80 లక్షల జరిమానాల వసూలు:**

డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ట్రాఫిక్ పోలీసుల ఆపరేషన్ కొనసాగింది. జనవరి 27 నుండి ఫిబ్రవరి 2 వరకు పట్టుబడిన వారి నుంచి వసూలైన మొత్తం రూ. 80 లక్షలు. బెంగళూరులోని 50 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లలో తనిఖీలు జరిగాయి. గత వారంలో 800 వాహనాలను సీజ్ చేసినట్లు ట్రాఫిక్ పోలీస్ జాయింట్ కమిషనర్ ఎంఎన్ అనుచేత్ తెలిపారు.

# ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేలా చర్యలు

-మొదటిపేజీ తరువాయి

వారీగా జరిగిన నష్టంపై 16వ ఆర్థిక సంఘానికి సీఎం చంద్రబాబు ప్రజంటేషన్ ఇచ్చారు. దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం ఏపీ తక్కువ జీడీపీ ఉండటం, దానికి గల కారణాలపై కూడా ప్రజంటేషన్‌లో వివరించారు. ఇటీవల నీతి ఆయోగ్ ఇచ్చిన ఆర్థిక ఆరోగ్య నివేదికలో ఆంధ్రప్రదేశ్ పరిస్థితి గురించి చెప్పిందని, రాష్ట్రం అప్పు తిరిగి చెల్లించే స్థితిలో లేదని నివేదించిందని చంద్రబాబు గుర్తుచేశారు.

ఏపీ చాలా నష్ట పోయింది..

2014-19 మధ్య అభివృద్ధికి, ఆ తర్వాత ఐదేళ్లలో చోటు చేసుకున్న దుష్పరిపాలనతో పొంతన లేకుండా పోయిందని, రాష్ట్రం చాలా నష్ట పోయిందని ప్రజంటేషన్‌లో చంద్రబాబు తెలిపారు. 2019-24 మధ్య జరిగిన ఆర్థిక విధ్వంసంపై ప్రత్యేకంగా ప్రజంటేషన్‌లో సీఎం చంద్రబాబు వివరించారు. దీని కారణంగా.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చూపుతున్న ప్రభావం గురించి ప్రత్యేకంగా సీఎం చంద్రబాబు వివరించారు. గత ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల అప్పులు తీసుకువచ్చారని, దానికి తోడు మరో రూ. లక్షన్నర కోట్లకు పైగా... పెండింగ్ బిల్లులు పెట్టిపోయారని చంద్రబాబు తెలిపారు. ఈ పరిణామాల నుంచి రాష్ట్రాన్ని ఆర్థికంగా గట్టెక్కించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా ప్రజంటేషన్‌లో చంద్రబాబు పేర్కొన్నారు. పోర్టులు, లాజిస్టిక్ పార్కులు, పరిశ్రమలు వచ్చేందుకు అనువైన వాతావరణాన్ని ఎలా తయారు చేస్తోంది. పోర్టు ఆధారిత అభివృద్ధికి ఉన్న మార్గాలపై కూడా వివరించి అందుకు సహకరించాలని కోరారు.

కేంద్రం నుంచి ఏపీకి నిధులు ఎలా తెచ్చుకోవాలో మాకు తెలుసు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఏపీ పేరు ప్రస్తావించలేదన్న ప్రతిపక్షాల విమర్శలపై సీఎం స్పందించారు. పేరు ప్రస్తావించనంత మాత్రాన రాష్ట్రానికి నిధులు రానట్లు కాదన్నారు. కొన్ని పథకాలకు ఎప్పటిలాగే నిధులు కేటాయించారని చెప్పారు. "కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన పథకాల నిధులను గరిష్ఠంగా ఉపయోగించుకునే అవకాశం ఏపీకే ఉంది. ఈ మేరకు ఇదివరకే మేం ఆయా రంగాల్లో పాలసీలు తీసుకొచ్చాం. విభజన కన్నా వైకాపా పాలనలోనే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరిగింది. ఈ రెండు అంశాలను ఆర్థిక సంఘానికి వివరించి నిధులు కోరతాం" అని చంద్రబాబు తెలిపారు.

భారత్ అభివృద్ధిని ప్రపంచదేశాలు గమనిస్తున్నాయని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఇటీవల దావోస్ పర్యటనలోనూ దీన్ని గమనించానని చెప్పారు. గతంలో ఐటీపై, ఇప్పుడు ఏఐపై దృష్టి పెరిగిందన్నారు. ఏఐ సాంకేతికతలో భారత్ ముందుందని చెప్పారు. ప్రపంచ దేశాల్లో మన దేశం పేరు



మార్మోగుతోందన్నారు.

"2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ నిలుస్తుంది. వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి. మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. పన్ను సంస్కరణల్లో చాలా మార్పులు జరిగాయి. విద్యుత్ రంగంలో సంస్కరణలు ప్రథమంగా ఏపీలోనే జరిగాయి. ఎంఎస్ఎంఈ పాలసీ గేమ్‌ఛేంజర్‌గా మారబోతోంది. దేశంలో పెట్టుబడులకు చాలా మంది ముందుకొస్తున్నారు. పలు రంగాల్లో భారీగా పెట్టుబడులు రాబోతున్నాయి. నూతన ఆవిష్కరణలతో పాటు మౌలిక సదుపాయాల కల్పన పెరుగుతోంది. వృద్ధిరేటు పెంచేలా ఈ బడ్జెట్ ఉంది. ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్యవేత్తల్లో భారతీయులే ప్రముఖంగా ఉంటున్నారు.

సమ్మిళిత వృద్ధితోనే అభివృద్ధి సాధ్యం. ఎవరికి ఓట్లు వేస్తే మంచి జరుగుతుందో ఆలోచించాలి. దిల్లీలో వాతావరణ కాలుష్యంతో పాటు రాజకీయ కాలుష్యం కూడా ఉంది. అభివృద్ధికి దిల్లీ ఆమడ దూరంలో ఆగిపోయింది. సమస్యల వలయంలో చిక్కుకుంది. అభివృద్ధి కావాలంటే భాజపాకు ఓట్లు వేయాలి. దిల్లీలో భాజపా గెలుపు.. దేశ ప్రగతికి మలుపు. సంపద దోచుకునేవాళ్లు కాదు.. పంచేవాళ్లు కావాలి. విభజనతోనే కాదు.. గత ప్రభుత్వ విధ్వంస విధానాలతో ఏపీ పూర్తిగా దెబ్బతింది. విధ్వంసంతో దెబ్బతిన్న రాష్ట్రానికి చేయూతనివ్వాలని కేంద్రాన్ని కోరుతున్నా. మన పరిపాలన బాగుంటే కేంద్రం చేయూత ఇస్తుంది. అప్పుడు ఏపీ అభివృద్ధి పరుగులు తీస్తుంది. అన్ని రంగాల్లో జరిగిన విధ్వంసాన్ని ఇప్పుడిప్పుడే చక్కదిద్దుతు న్నాం అని చంద్రబాబు అన్నారు.

### ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేలా చర్యలు..

పోర్టు ఆధారిత, పరిశ్రమల ఆధారిత అభివృద్ధి ఎలా చేయాలన్న దానిపై ఇరువురు నేతలు కీలకంగా చర్చించారు. డీప్ టెక్నాలజీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీ, ఏఐకు సంబంధించిన విషయాలను ఎలా ఉపయోగించుకోవాలనే విషయాలపై ప్రజంటేషన్‌లో సవివరంగా సీఎం చంద్రబాబు చెప్పారు. తిరిగి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరిస్తూనే... అన్ని అంశాల్లో ఆర్థిక సంఘం కూడా తగిన సహకారం ఇవ్వాలని కోరారు. ప్రజంటేషన్ అనంతరం చాలా అంశాలపై చంద్రబాబు, అరవింద్ పనగడియా చర్చించారు. దేశంలో ఆర్థిక వ్యవస్థలను బలోపేతం దిశగా తీసుకువెళ్లడంలో చంద్రబాబు తీసుకున్న చర్యల గురించి అరవింద్ పనగడియా ప్రస్తావించారు.

### పోర్టుల ద్వారానే ఎక్కువ ఆదాయం..

ప్రస్తుతం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏడు రాష్ట్రాలు పోర్టుల ద్వారానే ఎక్కువ ఆదాయం సాధిస్తున్నారని, తెలంగాణ మాత్రమే అందుకు భిన్నంగా ఉందని ఇరువురి మధ్య చర్చించారు. తెలంగాణ కూడా ఎక్కువగా హైదరాబాద్ ఆధారంగానే అభివృద్ధి పథంలో ఉందని, గతంలో చేపట్టిన చర్యలు హైదరాబాద్‌ను ప్రపంచానికి అనుసంధానం చేశాయని పనగడియా పేర్కొన్నారు. బిల్ గేట్స్ హైదరాబాద్ రావడం, దాని కొనసాగింపుగా.. చాలా ప్రపంచ సంస్థలు ఎలా హైదరాబాద్‌కు అనుసంధానం అయ్యాయన్న విషయాను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆర్థిక వ్యవహారాల్లో గుజరాత్, మహారాష్ట్ర మోడల్స్‌తో పాటు సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన ప్రయోగంలో హైదరాబాద్ మోడల్ ఎలా విజయవంతం అయిందో ఇరువురి మధ్య చర్చ జరిగింది. వీటితో పాటు 2014-19 మధ్య స్వచ్ఛ భారత్, డిజిటల్ కరెన్సీ వంటి విషయాల్లో చంద్రబాబు ఇచ్చిన నివేదికలు, ప్రస్తుతం వాటి ఫలితాలను చర్చ సందర్భంగా అరవింద్ పనగడియా ప్రస్తావించారు.

# క్రాస్ రోడ్స్‌లో జగన్

**కడప :** గత ఎన్నికల్లో ఘోర ఓటమి. కుదురుకునే లోపు ఒక్కొక్కరుగా నేతల జంప్. నా అనుకున్న వారు దూరం కావటంతో వైసీపీ అధినేత జగన్.. ఆలోచనలో పడ్డారట. కీలకనేతల రాజీనామాలతో.. పార్టీలో స్తబ్ధత నెలకొందట. వచ్చే ఎన్నికల్లో విజయం ఖాయమని క్యాడర్‌కు భరోసా ఇస్తుంటే.. పార్టీ నడిపించటంలో తనకు తోడుగా ఉన్న ప్రముఖులు వీడటంతో వైసీపీ అధినేత ఇరకాటంలో పడ్డారట. విదేశీ పర్యటన ముగించుకుని.. స్వదేశానికి తిరిగొచ్చిన ఫ్యాన్ పార్టీ అధినేత.. రూట్ మ్యాప్ ఏంటనే చర్చ జోరుగా సాగుతోంది. పార్టీని వీడిన నేతల మాటెలా ఉన్నా.. ఉన్నవారిని ఆయన ఎలా కాపాడుకుంటారోననే సస్పెన్స్ నెలకొంది.వైసీపీకి కీలకనేతల.. వరుస రాజీనామాలు షాక్ ఇస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో కీలకంగా వ్యవహరించిన వారంతా సొంతదారి వెతుక్కోవటం.. జలఖని షేక్ చేస్తోందట. ఫలితాల అనంతరం సైలెంట్ అయిపోయిన లీడర్లు, క్యాడర్.. ఇప్పుడిప్పుడే కోలుకుని బయటకు వస్తున్న తరుణంలో.. నేతల రాజీనామాలు పెద్దదెబ్బగా మారాయట. గత ఎన్నికల ఫలితాలు డిజాస్టర్‌గా మారినా.. రాజ్యసభలో తమకున్న బలంతోనే నెట్టుకురావచ్చని భావించిన జగన్‌కు.. విజయసాయిరెడ్డి రూపంలో మరో షాక్ తగిలిందని రాజకీయ నిపుణులు చర్చించుకుంటున్నారు. పార్టీకి పెద్దగా ఉన్న వారే ఒక్కొక్కరుగా బయటకు వచ్చేస్తుండటం.. శ్రేణుల్లో అలజడి రేపుతోందట. కోలుకోలేని దెబ్బతిన్న వైసీపీకి.. తిరిగి కంబ్యాక్ తెచ్చేందుకు జగన్ నానా తంటాలు పడుతున్నారని టాక్ నడుస్తోంది.ఎంతమంది నేతలు పార్టీని వీడినా జగన్ మాత్రం ధైర్యంగా ఉన్నారు. పార్టీని రీసెట్ చేసే కార్యక్రమాలు రూపొందిస్తున్నారు. ఇప్పుడిప్పుడే పార్టీ కార్యకర్తలు కూడా బయటకు రావటం.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేయటంతో.. కాస్తో కూస్తే బెటర్ పొజిషన్ ఉందట. దీంతో మాజీమంత్రులతో పాటు చాలామంది నేతల ప్రెస్‌మీట్‌లతో కాస్త నయం అనుకున్న సమయంలో.. విజయసాయిరెడ్డి రాజీనామా ప్రకటన ఆ పార్టీని ఇరకాటంలో పడేసిందట. తాను మాత్రం జగన్‌కు అన్నీ చెప్పి బయటకు వచ్చానని సాయిరెడ్డి చెబుతున్నా.. పార్టీ అధినేత లేని సమయంలో.. నెంబర్ టూగా చెలామణీ అయిన నేత.. తప్పుకోవటంపై సర్వత్రా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.రాజ్యసభలో వైసీపీకి.. 11 మంది సభ్యుల బలం ఉంది. కేంద్రంలో బీజేపీకి అవసరమైన సమయాల్లో ఆ పార్టీ మద్దతు ఇస్తూ వస్తోంది. కొద్ది రోజుల క్రితం వైసీపీ నుంచి ఆరేడుగురు మంది రాజ్యసభ సభ్యులు రాజీనామాలు చేయబోతున్నారనే ప్రచారం జరిగింది. ఆ ప్రచారానికి బలం చేకూరుస్తూ ఎంపీలు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్.కృష్ణయ్య రాజీనామాలు చేసి.. తమ గూడు తాము వెతుకున్నారు. తాజాగా వైసీపీ కీలకనేత, ఎంపీ విజయసాయిరెడ్డి రాజీనామా ప్రకటన ఆ పార్టీలో కలకలం రేపింది. రాజ్యసభ సభ్యుడిగా, వైసీపీ కీలక నేతగా, విశాఖ రాజకీయాల్లో చక్రం తిప్పిన నాయకుడిగా.. సాయిరెడ్డి పేరు



తెచ్చుకున్నారు.అందులో మంచి కంటే, చెడు ఎక్కువ ఉందనేది బహిరంగ రహస్యమేననే టాక్ ఉంది. సోషల్ మీడియా వేదికగా.. ప్రత్యర్థులపై రాజకీయ విమర్శలు చేయడంలోనూ? ఆ క్రమంలో చీవాట్లు తినడంలోనూ విజయసాయిరెడ్డికి సాటి ఇంకెవరూ లేరని పొలిటికల్ వర్గాల్లో చర్చ సాగుతోంది. సడెన్‌గా ఏమైందో కానీ.. వైసీపీని వీడారు విజయసాయిరెడ్డి. గత ఎన్నికల్లో నెల్లూరు నుంచి లోక్ సభకు పోటీ చేసి ఓడిపోయారాయన. తర్వాత కూడా పార్టీలో యాక్టివ్‌గానే ఉన్నా.. సీపీని వీడతారంటూ ప్రచారం జరిగింది. దానిని ఎవరూ నమ్మకపోయినా.. వన్ ఫైన్ డే ఆయన తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు.పార్టీ అధినేత జగన్.. లండన్ పర్యటనలో ఉన్న సమయంలో విజయసాయిరెడ్డి రాజీనామా చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయన బాటలోనే మరో ఎంపీ వైసీపీకి రాజీనామా చేయబోతున్నారంటూ ప్రచారం సాగుతోందట. రాజ్యసభ సభ్యుడు అయోధ్యరామిరెడ్డి కూడా వైసీపీకి గుడ్ బై చెప్పబోతున్నారనే ప్రచారం జరిగినా.. ఆయన అలాంటిదేమీ లేదని క్లారిటీ ఇచ్చారు. కానీ జయసాయిరెడ్డి, ఆయోధ్య రామిరెడ్డి సన్నిహితులు కావడంతో ఆయన కూడా రాజీనామా చేసే అవకాశాలు లేకపోలేదని రాజకీయవర్గాల్లో టాక్ నడుస్తోంది. గత ఎన్నికల ముందు వరకు వైసీపీలో కీలకంగా వ్యవహరించిన బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆళ్ల నాని వంటి నేతలు కూడా దూరమయ్యారు. ధర్మాన ప్రసాదరావు వంటి నేతలు సైలెంట్ అయ్యారు. కొడాలి నాని.. ఇంకా అజ్ఞాతం వీడలేదు. దీంతో.. పార్టీలో అసలేం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొందట.గతంలో పార్టీ నుంచి అన్నీ ప్రయోజనాలు పొంది. కష్టకాలంలో ఉండాల్సిన నేతలు ఒక్కొక్కరుగా దూరం కావడంపై క్యాడర్ మాత్రం మండిపడుతోందట. కార్యకర్తలకు అండగా ఉంటూ భరోసా ఇవ్వాల్సిన నేతలు వ్యక్తిగత కారణాలతో పార్టీకి దూరం కావటం సరైన నిర్ణయం కాదనే అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయట. మరోవైపు పార్టీని వీడుతున్న నేతలపై జగన్ గతంలోనే స్పందించారు. పోయేవారిని పోనీయండి.. ఉండేవారు ఉంటారు.. వారితోనే రాజకీయం చేస్తానంటూ క్యాడర్‌కు భరోసా ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో మనదే విజయం అంటూ ధైర్యం చెప్పారు.వారి వారి.. వ్యక్తిగత కారణాలతో వెళ్లిపోయే వారిని బుజ్జగించలేమన్నది జగన్ అభిప్రాయంగా తెలుస్తోంది. బాలినేని శ్రీనివాసరెడ్డి రాజీనామా సమయంలోనూ ఇదే తరహాలో లైట్ తీసుకున్న జగన్.. ఇప్పుడు విజయసాయిరెడ్డి వ్యవహారాన్ని కూడా అలాగే లైట్ తీసుకుంటారా అనేది చర్చనీయాంశంలా మారింది.రాజీనామా ప్రకటనలో జగన్‌ను.. ఒక్క మాట కూడా అనని విజయసాయిరెడ్డి.. తాను రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకుంటున్నట్లు ప్రకటన చేశారు. గతంలో ఉన్న కేసులకు తోడు కాకినాడ పోర్టు వంటి కొత్త కేసులు జత కావటం రాజకీయంగా నిర్వేదానికి గురై..ఇలాంటి నిర్ణయానికి వచ్చి ఉంటారని చాలామంది భావిస్తున్నారట. అయితే ఇప్పటికే ఈ అంశంపై జగన్‌కు కచ్చితంగా సమాచారం ఇచ్చే.. తన నిర్ణయాన్ని ప్రకటించి ఉంటారని తెలుస్తోంది. మరి అంశంపై జగన్ రియాక్షన్ ఎలా ఉండబోతోంది. పార్టీలో.. ఈ షాకింగ్.. షేకింగ్‌లను ఆయన ఎలా సెట్ చేస్తారనే ప్రశ్నార్థకంగా మారింది. విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన జగన్.. విజయసాయిరెడ్డి రాజీనామాపై ఎలా స్పందిస్తారోననే ఉత్కంఠ నెలకొంది. మిగిలిన నేతలను కాపాడుకునేందుకు జగన్ ముందున్న వ్యూహాలేంటి అనేది పొలిటికల్ వర్గాల్లో సస్పెన్స్‌గా మారింది.

## ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తాం



-మొదటిపేజీ తరువాయి

వలన లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు తరలివెళ్లారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టాం. కరిక్యులమ్ లో మార్పులు తీసుకురావడంతో పాటు నైతిక విలువలు పెంపొందించేందుకు చర్యలు చేపట్టాం. వైసీపీ హయాంలో విద్యావ్యవస్థ సంక్షోభంలో కూరుకుపోయింది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు పడిపోతే అనేక సమస్యలు ఉత్పన్నం అవుతాయి. పాఠశాల విద్యలో సంస్కరణలపై మేం అందరి అభిప్రాయాలు తీసుకున్న తర్వాతనే ముందుకు వెళుతున్నాం. నేను ఏరికోరి విద్యాశాఖను ఎంచుకున్నా. వైసీపీ పాలనలో గందరగోళంగా మారిన విద్యావ్యవస్థను ఛాలెంజ్ గా తీసుకుని పనిచేస్తున్నాం. మేం చిత్తశుద్ధితో చేయాలనే తపనతో ఉన్నాం. విద్యా రంగంలో ప్రైవేటుకు, ప్రభుత్వానికి బాధ్యత ఉంది. అందరం కలిసి విద్యా వ్యవస్థను బలోపేతం చేద్దాం. యువగళం పాదయాత్ర సమయంలో ఉపాధ్యాయుల సమస్యలు అనేకం నా దృష్టికి వచ్చాయి. పాదయాత్రలో హామీ ఇచ్చిన విధంగా ప్రైవేటు పాఠశాలల గుర్తింపు గడువును పదేళ్లకు పెంచుతాం. ప్రైవేటు స్కూల్స్ నిర్వాహకులతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలు తెలుసుకుంటాం" అని చెప్పారు. ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలిపైవేటు స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రైవేటు పాఠశాలల గుర్తింపు గడువును పదేళ్లకు పెంచాలని కోరారు. క్యాంపస్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావడంతో పాటు ఫైర్ సర్టిఫికెట్, స్ట్రక్చరల్ ఎన్వోసీ, శానిటేషన్ సర్టిఫికెట్ మంజూరును సులభతరం చేయాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్లకు గుర్తింపు ఇవ్వాలని కోరారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలకు గుర్తింపు ఇవ్వడంతో పాటు అర్హత లేని ఉపాధ్యాయులకు డీఎల్ఈడీ చేయడానికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కరోనా సమయంలో రెండేళ్ల పాటు ప్రైవేటు స్కూల్ బస్సులు నిరుపయోగంగా ఉన్నాయని, వాటి కాలపరిమితి రెండేళ్లు పెంచాలని కోరారు. రాష్ట్రంలో తెలుగు మీడియం ప్రైవేటు పాఠశాలలు 150 వరకు ఉన్నాయని, వాటిని ఇంగ్లీషు మీడియంగా కన్వర్షన్ చేయాలని అభ్యర్థించారు. "బడ్జెట్ స్కూల్స్ కు రుణ సదుపాయం కల్పించాలి. ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు కూడా ప్రతిభా పురస్కారాలు అందజేయాలి. ప్రైవేటు స్కూల్స్ ను కేటగిరైజ్ చేసే అంశాలన్ని పరిశీలించాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కూడా శిక్షణ తరగతులు నిర్వహించడంతో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయులతో కలిసి క్రీడల్లో పాల్గొనేందుకు అనుమతి ఇవ్వాలి. పదో తరగతిలో తిరిగి గ్రేడింగ్ సిస్టమ్ ను తీసుకురావాలి. ఓపెన్ స్కూల్స్ కు కూడా గుర్తింపు గడువును పదేళ్లకు పెంచాలి. ముంపు మండలాల్లో ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి. ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి. స్కూల్ బస్సుల విషయంలో పన్నుల భారాన్ని తగ్గించాలి" అని కోరారు. ఆయా అంశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు పరుచూరి అశోక్ బాబు, కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, వేపాడ చిరంజీవితో పాటు వివిధ ప్రైవేటు స్కూల్స్ అసిసోయేషన్ ప్రతినిధులు, పాఠశాలల నిర్వాహకులు పాల్గొన్నారు.

## నా పోరాటం ఆగదు.. వారిని వదలను..



**అమరావతి:** వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి వచ్చి తన మనోభావాలు చెప్పాలని ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు అన్నారు. ప్రతిపక్ష హోదా స్పీకర్, సీఎం ఇస్తారా? ప్రజలు ఇవ్వాలని చెప్పారు. ఎమ్మెల్యే ఎవరైనా 60 రోజులపాటు లీవ్ అడగకుండా సభకు రాకుంటే.. అనర్హత పడుతుందని అన్నారు. తన కస్టోడియల్ టార్చర్‌లో పీవీ సునీల్ పాత్రపై రఘురామ స్పష్టంచేశారు. ప్రజా ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని నమ్ముతున్నానని చెప్పారు. దోషులకు శిక్ష పడుతుందనే సంపూర్ణ విశ్వాసం ఉందని అన్నారు. ప్రభుత్వానికి తాను ఒక బాధితుడిగా పిర్యాదు చేశానని రఘురామ తెలిపారు. శాసన సభ్యుడు ఎవరైనా 60 రోజుల పాటు సరైన కారణం చెప్పకుండా అసెంబ్లీకి రాకపోతే అనార్హత వర్తిస్తుందని... అప్పుడు పులివెందులకు ఉపఎన్నికలు వస్తాయని రఘురామ కృష్ణరాజు చెప్పారు. జగన్ అసెంబ్లీకి రావాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని నమ్ముతున్నానని చెప్పారు. ఈ ప్రభుత్వంపై సంపూర్ణ విశ్వాసం ఉందని.. దోషులకు శిక్ష పడుతుందని తెలిపారు. గతంలోతాను ఎన్నో ఫిర్యాదులు చేశానని గుర్తుచేశారు. సమాజాన్ని మతాలు, కులాల వారిగా విడగొట్టే విధంగా వైసీపీ నేతలు మాట్లాడారని ఆరోపించారు. సునీల్ కుమార్ అతి తెలివి తేటలు ఉపయోగించి యూట్యూబ్‌లో ఉన్న వీడియోలు తీసేశారని చెప్పారు. ప్రభుత్వానికి తాను ఒక బాధితుడిగా ఫిర్యాదు చేశానని తెలిపారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణపై తీర్పు ఇస్తే దానిపై ఐపీఎస్ అధికారి ఇష్టానుసారంగా మాట్లాడారని అన్నారు. సునీల్ కుమార్‌ను ఎప్పుడు సస్పెండ్ చేస్తారని ప్రభుత్వాన్ని అడిగానని అన్నారు. తన కస్టోడియల్ టార్చర్‌పై పోరాటం ఆగదని రఘురామ స్పష్టం చేశారు.

## విద్యార్థులకు అస్వస్థత.. ఆసుపత్రికి తరలింపు

**విశాఖపట్నం :** స్థానిక గోపాలపట్నం వెంకటాపురం బీసీ కాలనీలోని జిల్లా పరిషత్ పాఠశాల్లో పలువురు విద్యార్థులు సోమవారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. తరగతి గదుల్లో తీవ్ర దుర్వాసన వచ్చింది. దీంతో13 మంది విద్యార్థులకు వాంతులయ్యాయి. అనంతరం వారు కళ్లు తిరిగి కింద పడిపోయారు. పాఠశాలలోని ఉపాధ్యాయులు, సిబ్బంది వెంటనే స్పందించి.. సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అయితే ప్రస్తుతం విద్యార్థుల పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. బాధితులంతా 8, 9 తరగతుల విద్యార్థులని పాఠశాల సిబ్బంది వెల్లడించారు. విద్యార్థులకు తీవ్ర అస్వస్థతపై జిల్లా ఉన్నతాధికారులు సైతం స్పందించారు. ఈ ఘటనపై వారు ఆరా తీశారు. విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని ప్రభుత్వ వైద్యులను ఆదేశించారు. అలాగే పాఠశాలలోని తరగతి గదుల్లో అపరిశుభ్రతపై ప్రధాన ఉపాధ్యాయుడితోపాటు సిబ్బందిపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల తరగతి గదులతోపాటు పరిసర ప్రాంతాలను శుభ్రం చేయాలని ఆదేశించారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# పీఈఎస్ వైద్య కళాశాలలో తరగతుల ప్రారంభోత్సవం.

స్వర్ణ సాగరం కుప్పం న్యూస్ ఫిబ్రవరి 3 :






పీఈఎస్ వైద్య కళాశాలలో 2024–25 విద్యాసంవత్సరానికి అల్లయిడ్ హెల్త్ సైన్సెస్, బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల డీన్, ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్. ఆర్. కృష్ణరావు, పీఈఎస్ కాలేజ్ ఆఫ్ ఫీజియోథెరపీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సత్యశీలన్ పాల్గొన్నారు. ప్రారంభోత్సవ ప్రసంగంలో డాక్టర్ కృష్ణరావు హెల్త్ కేర్ రంగంలో అల్లయిడ్ హెల్త్ సైన్సెస్ యొక్క పెరుగుతున్న ప్రాధాన్యాన్ని ప్రస్తావించారు. వైద్య సేవ లందించే విధానంలో బహుళ శాస్త్ర విధానానికి అవస రాన్ని వ్యక్తం చేస్తూ, అల్లయిడ్ హెల్త్ నిపుణులు డయాగ్నోస్టిక్స్, థెరప్యూటిక్ కేర్, రిహాబిలిటేషన్‌లో కీలక పాత్ర పోషిసు _న్నారని ఆయన వివరించారు. పీఈఎస్ వైద్య కళాశాల విద్యలో ప్రపంచ స్థాయి బోధనా విధానాలు, ప్రాక్టికల్ క్లినికల్ ఎక్స్‌పోజర్, ఆధునిక విద్యా వనరులు అందిస్తున్నట్లు వివరించారు. "మేము విద్యార్థులను సమర్థవంతమైన ఆరోగ్య నిపుణులుగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నాము," అని ఆయన పేర్కొన్నారు.పీఈఎస్ కాలేజ్ ఆఫ్ ఫీజియోథెరపీ, వైస్ ప్రిన్సిపల్ కళాశాల యొక్క సృజనాత్మక విద్యా వాతావరణాన్ని ప్రశంసించారు. అల్లయిడ్ హెల్త్ మరియు ఫిజియోథెరపిస్టుల తోడ్పాటుతో రోగుల సేవలలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి పట్టాలు ఇస్తామని మాట తప్పిన ఉత్తమ్







### ఖాళీ చేయకపోతే కూలుస్తామంటున్న తహశీల్దార్ కార్యాలయ అధికారులు

### భారీగా మహిళలు ఇంద్ర చౌక్ లో ధర్నా

### కోడ్ అమలులో ఉన్నందున ధర్నాలు చేయడం కుదరదు పోలీసులు

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఫిబ్రవరి / 03

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రం లో రామస్వామి గట్టు వద్ద నివాసం ఉంటున్న నిర్వాసితులకు ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా ముందస్తు సమాచారం ఇవ్వకుండా హుటా హుటిన ఇల్లు ఖాళీ చేయాలని అధికారులు ఇబ్బంది పెడుతున్నారని సోమవారం హుజూర్ నగర్ పట్టణంలోని ఇందిరా చౌక్ (అడ్డ రోడ్డు) వద్ద మహిళలు ధర్నా చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018 సంవత్సరంలో తమపై హుజూర్ నగర్ తహశీల్దార్ కేసులు కూడా నమోదు చేసారని అట్టి కేసులు నేటి వరకు విచారణలోనే ఉన్నాయని ప్రభుత్వ భూములలో గత 10 సంవత్సరాల నుండి కబ్జాలో ఉన్న తమకు పొజిషన్లో ఉన్న ప్రతి ఒక్కరికి పట్టాలు జారీ చేస్తామని ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చి నేడు హామీని మరిచి మా సొంతింటి కలను చెదరగొడుతున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు మాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూపకుండానే హుజూర్ నగర్ తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది వచ్చి బుధవారం తాముంటున్నా ఇళ్ళు ఖాళీ చేయాలని లేదంటే కూల్చి వేయడం జరుగుతుందని తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండి పడుతున్నారు. తమకు నివాసానికి అనువైన ప్రదేశాన్ని కానీ లేదా సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తే తానే ఖాళీ చేసి వెళ్లడం జరుగుతుందని తెలిపారు. వెంటనే స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఎలాంటి ధర్నాలు చేయడం చట్టరీత్యా నేరమని అధికారుల వద్ద సమస్య పరిష్కరించు కోవాలని మహిళలకు సర్ది చెప్పి పంపడం జరిగింది.

# కుప్పంలో పట్టపగలే రెండు ఇండ్లలో చోరీ

### కుప్పం పోలీసులకు సవాల్ విసురుతున్న దొంగలు

### భయభ్రాంతులకు గురవుతున్న కుప్పం పట్టణవాసులు





స్వర్ణ సాగరం కుప్పం న్యూస్ ఫిబ్రవరి 3 :

కుప్పం పట్టణంలో పట్టపగలే రెండుచోట్ల దొంగతనాలు జరిగాయని సామాజిక మాధ్యమాలలో విస్తృత ప్రచారం జరుగుతోంది. ఇందులో పట్టణ పరిధిలోని సిరికల్చర్ కార్యాలయ సమీపంలో గల ప్రభుత్వ ఉపాధ్యాయుల ఇంటిలో దొంగతనం జరిగిందని బాధితులు తెలిపారు. గణపతి, అముదా దంపతులు వృత్తిరీత్యా ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నామని, ఉదయం ఉద్యోగానికి వెళితే సాయంకాలనికి ఇంటికి తిరిగి వస్తామన్నారు. ఈ మధ్య సమయంలో ఇంటిలో ఎవరు లేకపోవడానికి అదునుగా తీసుకున్న దొంగలు సోమవారం తమ ఇంటి బీగాలు పగలగొట్టి దొంగతనానికి దిగినట్టు తెలిపారు. ప్రతిరోజు లాగే ఉద్యోగానికి వెళ్లి సాయం కాలానికి ఇంటికి వచ్చి చూస్తే, ఇంటిలో దొంగతనం జరిగినట్టు గుర్తించామన్నారు. ఈ దొంగతనంలో రెండు లక్షల రూపాయల నగదు, రెండు కేజీల వెండి, 250 గ్రాముల బంగారు దొంగతనానికి గురైనట్టు తెలిపారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. అయితే సామాజిక మాధ్యమాలలో ప్రచారం జరుగుతున్నట్టు పట్టణంలో జరిగిన మరో దొంగతనంపై నిజా నిజాలను పోలీసులు వెల్లడించాల్సి ఉంది.

# పోలీసుల అదుపులో ద్విచక్ర వాహన దొంగలు...

స్వర్ణ సాగరం కుప్పం న్యూస్ ఫిబ్రవరి 3 :



ద్విచక్ర వాహన దొంగలను పోలీసులు అదుపులోనికి తీసుకున్నట్టు రూరల్ సిఐ మల్లేష్ యాదవ్, అర్బన్ సిఐ శంకరయ్య తెలిపారు. నియోజకవర్గ పరిధిలో గత కొద్ది రోజులకు ముందు వరుసగా ద్విచక్ర వాహనాలు దొంగతనాలకు గురి అయ్యి ఒదని, వీటిపై శాంతిపురం మండలం రాళ్ళబుదుగురు పోలీస్ స్టేషన్ నందు కేసులు నమో దైనట్టు తెలిపారు. ఈ విషయమై జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు, కుప్పం డి.ఎస్.పి పార్థసారథి సూచనలతో రూరల్, అర్బన్ సిఐ లతోపాటు రాళ్ళబుదుగురు, గుడుపల్లి ఎస్ఐలు వారి బృందంతో దర్యాప్తు ప్రారంభించినట్టు తెలిపారు. ఇందులో భాగంగా తమిళనాడు రాష్ట్రానికి చెందిన సికిందర్, సేటు, యారబ్, సాదుల్లా అను నలుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని, వారి వద్ద నుండి 8 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వాటి విలువ సుమారు రూపాయలు తొమ్మిది లక్షలు ఉంటుందని అంచనా వేశారు. నిందితులను రిమాండ్ కు పంపించినట్లు తెలిపారు.

# వాటర్ ప్లాంట్ కు నోటీసులు ఇచ్చారా.? తెలియదే..!

### కోట ఎంపీడీఓ వేణు వెటకారం

కోట స్వర్ణసాగరం ఫిబ్రవరి 3





కోట మండలం తిన్నెలపూడి పంచాయతీ పరిధిలో అనుమతులు లేకుండా నిర్వహిస్తోన్న వాటర్ ప్లాంట్ కు పంచాయతీ కార్యదర్శి షేక్ రియాజుద్దీన్ నోటీసులు జారీచేసిన విషయం తెలిసిందే. గత నెల 30 తేదీన పత్రికల్లో వాటర్ ప్లాంట్ నిర్వహణపై కథనాలు వెలువడడంతో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నీటి నమూనాలు సేకరించి గూడూరు లోని ల్యాబ్ కు పంపారు. 31 తేదీన కోట ఎంపీడీఓ ఏకొల్లు వేణు సచివాలయం సిబ్బందితో కలిసి వాటర్ ప్లాంట్ ను తనిఖీ చేసారు. ప్లాంట్ నిర్వహణపై పలు వివరాలపై ప్రశ్నలు వేయగా నిర్వాహకుడి నుండి సరైన సమాధానం రాలేదు. అంతేకాకుండా ప్లాంట్ నడిపేందుకు 10 అనుమతులు అవసరముండగా ఏ ఒక్క అనుమతి లేకపోవడం, రసాయనాలు తగు మోతాదులో కలిపేందుకు అవసరమైన కెమిస్ట్ లేకపోవడం, ప్లాంట్ యంత్రాలు తుప్పుపట్టియుండడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన వెంటనే నోటీసులు జారీ చేసి అన్ని రకాల అనుమతులు వచ్చే వరకు ప్లాంట్ ను మూసేయాల్సిందిగా పంచాయత్ సెక్రెటరీని ఆదేశించారు. ఎంపీడీఓ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి సూచనలతో ఇంజినీరింగ్ అసిస్టెంట్ ప్రశాంత్ ప్లాంట్ నిర్వాహకుడు సురేష్ కు నోటీసులు అందజేసి ప్లాంట్ కు తాళాలు వేయించారు. నీటి నమూనాల ఫలితాలు రాకమునుపే ఎవరు ఎలాంటి భరోసా ఇచ్చారో ఏమో సోమవారం మధ్యాహ్నం కల్లా నిర్వాహకుడు ప్లాంట్ ను తెరిచి నీటిని విక్రయించాడు. ప్లాంట్ తెరిచి విక్రయాలు జరపడంపై తిన్నెలపూడి గ్రామస్తులు మీడియా ప్రతినిధులకు సమాచారం ఇచ్చారు. నోటీసులు ఇచ్చినా ప్లాంట్ నిర్వాహకుడు ఉల్లంఘించి నీటిని అమ్ముతున్నారంటూ మీడియా ప్రతినిధులు ఎంపీడీఓ వేణును ప్రశ్నించగా., 'నోటీసులు ఇచ్చారా.. ఎప్పుడు ఇచ్చారు.. తెలియదే..! అంటూ వెటకారంగా సమాధానం ఇచ్చారు. సరే సెక్రటరీ చెప్తా రేపు విజిట్ చేయమని' అంటూ ముక్తసరిగా బదులిచ్చారు. ఇదిలా ఉండగా నీటి నమూనా ఫలితాలు వచ్చాయా.? అన్న ప్రశ్నకు నాలుగు రోజులుగా ఇంకనూ రాలేదని రేపో మాపో వస్తాయంటూ ఎంపీడీఓ పదే పదే ఇదే సమాధానం చెప్పడం అనుమానాలకు తావిస్తోంది. ఎంపీడీఓ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడంపై ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు.2017 నుండి అనుమతులు,కెమిస్ట్ లేకుండా ఇష్టారీతిన రసాయనాలు కలపిన విషయం ఎంపీడీఓ విచారణలో తేలడం,ప్లాంట్ మూసివేయడంతో నీటి నమూనా ఫలితాలపై ప్రజల్లో ఎన్నో సందేహాలున్న నేపథ్యంలో ల్యాబ్ రిపోర్ట్ రాకుండానే ప్లాంట్ తెరవడంపై ప్రజలు మండిపడుతున్నారు.నోటీసులు ధిక్కరించిన నిర్వాహకుడిపై పంచాయతీ కార్యదర్శి ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# 'తనను' తిట్టడానికే 'కాకాణికి 'జిల్లాఅధ్యక్ష బాధ్యతలు




### పొదలకూరులో ఎమ్మెల్యే సోమిరెడ్డి

పొదలకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 3

తనను కేవలం తిట్టేందుకే మాజీ మంత్రి కాకాణికిజిల్లా వైఎస్సార్సీపి అధ్యక్ష బాధ్యతలు ఇచ్చినట్టు ఉందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చమత్కరించారుసోమవారం పొదలకూరులో 20 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్ల ప్రారంభోత్సవం ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వేపల్లి సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.నిత్యం తిట్ల దండకం చదివే వారిని పట్టించు కోవాల్సిన అవసరం లేదన్నారుసోమశిల దక్షిణ కాలువ పెండింగ్ పనులు పూర్తిచేసి అమ్మవారిపాలెం పెద్ద చెరువుప్రభగిరిపట్నం కందమూరుచెరువుల కింద 4200 ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారుఅన్నా క్యాంటీన్లు మొదట ముత్తుకూరు ఆ తర్వాత పొదలకూరులో ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు అధికారులు పాల్గొన్నారు

# భక్తురాలు పోగొట్టుకున్న బ్రాస్లెట్ నీ అప్పజెప్పిన ఆలయ అధికారులు



కాణిపాకం,ఫిబ్రవరి 3 స్వర్ణ సాగరం

భక్తురాలు పోగొట్టుకున్న బ్రాస్లెట్ అప్పజెప్పిన ఆలయ అధికారులు. కాణిపాకం శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి ఆలయం దర్శనానికి విచ్చేసిన బెంగళూరుకు చెందిన డి. సౌజన్య కుటుంబ సభ్యులతో కలిసి కాణిపాకం విచ్చేశారు, ఉదయం కొబ్బరికాయలు కొట్టు ప్రాంతంలో మొక్కుబడులు తీర్చుకుంటుడగా తన చేతి బంగారు బ్యాచ్ లైట్ రింగ్ జారిపరి కొబ్బరికాయలు కొట్టు ప్రదేశంలో పడిపోయినది, తిరిగి వెళ్ళేటప్పుడు గమనించుకున్నారు, వారు దేవస్థానం అధికారులు వారికి తెలుపుగా కొబ్బరికాయల్లో ఉన్న 17 గ్రాముల బంగారు బ్రాచ్లెట్ కొబ్బరికాయలు కొట్టు సిబ్బంది వెతికి కార్యనిర్వాహణాధికారి కి అందజేసి భక్తులకు అందజేశారు, ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈ.వో పెంచల కిషోర్ , ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, తదితరులు ఉన్నారు.

# మహా శివరాత్రి గోడపత్రికలను ఆవిష్కరించిన గుండాల గోపీనాథ్ రెడ్డి

రేణిగుంట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 03





రేణిగుంట మండలంలోని వెదుళ్ళ చెరువు గ్రామం నందు ఓంకార జ్యోతి లింగేశ్వర స్వామి ఆలయం నందు మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతుల కల్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుందని రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి స్పష్టం చేశారు.మహా శివరాత్రి వేడుకల గోడ పత్రికను ఆలయ ఆవరణంలో ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా. ఫిబ్రవరి 26వ తేదీన ఉదయం 5 గంటలకు ప్రత్యేక అభిషేకాలు చేసి భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారనిరన్నారు. 10 గంటలకు 30 అడుగుల మహా శివలింగానికి పాలాభిషేకం జరుగుతుందన్నారు. అన్నప్రసాద వితరణ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరుసటి రోజు ఉదయం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుంది అన్నారు. భక్తులందరూ విచ్చేసి స్వామివారిని దర్శించుకొని ఆశీస్సులు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కృష్ణయ్య స్వామి, ఆలయ సభ్యులు చంద్రశేఖర్ స్వామి, కొండెచెంగారెడ్డి, తొండమనాడు సుబ్రహ్మణ్యం రెడ్డి, పురోహితుడు సురేష్ స్వామి పణీభూషణ్ రెడ్డి జ్యోతి భాస్కర్, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# బూర్గుపాడు గ్రామ అంగన్ వాడి కేంద్రనీకి వసతులు కల్పించాలని వినతి



స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 03

డోర్నకల్ మండలం బూర్గుపాడు గ్రామంలోని అంగన్ వాడి కేంద్రనీకి వసతులు కల్పించాలని కోరుతూ సోమవారం తహశీల్దార్ కృష్ణ వేణి, ఎంపీడీఓ శ్రీనివాస్, సీడీపీఓ లక్ష్మి,కి ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ నాయకులు దబ్బా శ్రీను, వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రం లో గర్భిణీలు, బాలింతలు చిన్నారులు, దాదాపు 40 మంది వరకు ఉన్నారన్నరు.త్రాగు నీరు, కరెంటు, టాయిలెట్ సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రనీకి ప్రహరీ లేకపోవడంతో విష సర్పాలు, కోతులు,కుక్కలు, పశువుల తో చిన్నారు లకు ప్రమాదం ఉందని ప్రహరీ నిర్మించి చిన్నారులకు రక్షణ కల్పించాలని అధికారుల కు విజ్ఞప్తి చేశారు.వారి వెంట సోమనబోయిన నరసింహారావు,తదితరులు ఉన్నారు

# వసంత పంచమి సందర్భంగా అధిక సంఖ్యలో సామూహిక అక్షరాభ్యాసం



కాణిపాకం ,ఫిబ్రవరి 3 స్వర్ణ సాగరం

వసంత పంచమి సందర్భంగా అధిక సంఖ్యలో సామూహిక అక్షరాభ్యాసం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం ఆలయ కళ్యాణ వేదిక నందు సోమవారం శ్రీ పంచమి (వసంత పంచమి) సందర్భంగా అధిక సంఖ్యలో సామూహిక అక్షరాభ్యాసం 500 మంది టికెట్లు అక్షరాభ్యాసలు నిర్వహించడం జరిగింది, ఆలయంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులతో సందడి వాతావరణం ఏర్పడింది, ఈ కార్యక్రమంలో

కాణిపాకం మాజీ చైర్మన్ నాయుడు ,పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ , మరియు దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ . తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రిలో అంగవికలాంగుల పింఛన్లు తనిఖీ



సత్యవేడు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 03

సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో అంగవికలాంగులకు సంబంధించిన సామాజిక భద్రత పింఛన్ల తనిఖీ ప్రారంభమయ్యాయి. అనర్హులు కూడా అంగవికలాంగుల పింఛన్ సొమ్ము అందుతున్నట్టు ఆరోపణలు రావడంతో దీనిపై ప్రభుత్వం పరిశీలన చేపట్టింది.ఇందులో భాగంగానే ఇప్పటికే పెరాలసిస్,డయాలసిస్కు సంబంధించిన పింఛన్లు తనిఖీ చేశారు.ఈ క్రమంలో సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంపీడీవో చంద్రశేఖర్,వెలుగు ఏపిఎం డాక్టర్ డాంగే యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సురేష్ పర్యవేక్షణలో శ్రీకాళహస్తి వైద్యులు జయగోపాల్ పింఛన్ల తనిఖీ చేపట్టారు.లబ్ధిదారుల అంగవైకల్యం పరిశీలించడంతోపాటు గతంలో జారీ చేసిన సదరన్ సర్టిఫికెట్లను పరిశీలించడం జరుగుతుంది. అంగవైకల్యానికి సంబంధించి కాళ్ళు,చేతులు కదులుతున్నాయా? నడవగలుగుతున్నారా? నరాల బలహీనత తదితర ఆరోగ్యపర అంశాలను వైద్యులు జయగోపాల్ స్వయంగా వికలాంగులను పరిశీలించి సంబంధించిన ధ్రువీకరణ పత్రంలో నమోదు చేస్తున్నారు.కాగా మండలంలో 330 మంది అంగవికలాంగులకు ప్రభుత్వం పింఛన్ల సొమ్ము మంజూరు చేస్తున్నది.వీటి సంబంధించి ప్రతిరోజు 50 మంది అంగవికలాంగులను వైద్యులు శారీరిక పరిశీలన జరిపి వైకల్యంపై నమోదు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ హేమలత,డిజిటల్ అసిస్టెంట్ మొరాజీ సాయి, పలువురు అంగవికలాంగులు పాల్గొన్నారు.

# మహా సరస్వతి యాగం





## యాగంలో పాల్గొన్న ఎంఎల్ఏ మురళీమోహన్ 2500 మంది విద్యార్థులు

కాణిపాకం, ఫిబ్రవరి 3 స్వర్ణ సాగరం

మహా సరస్వతి యాగం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం ఆస్థానం మండపము నందు సోమవారం వసంత పంచమి పురస్కరించుకుని అత్యంత వైభవంగా మహా సరస్వతి యాగం నిర్వహించడం జరిగింది, ఈ యాగం నందు పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ విచ్చేసి ముఖ్యఅతిథిగా పాల్గొని పూతలపట్టు నియోజకవర్గంలోని 5 మండలాల ప్రభుత్వ స్కూళ్లలో 10 తరగతి విద్యార్థిని, విద్యార్థులకు, సుమారు 2,500 మంది, పెన్నులు, ప్యాడ్లు, కంకణాలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , చిత్తూరు విద్యాశాఖ పి.ఓ వెంకటరమణ, డివై.ఈవో చంద్రశేఖర్, 5 మండలాల ఎంఈఓ లు, ఉపాధ్యాయులు, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్లు, కాణిపాకం ఆలయ మాజీ చైర్మన్ మనీ నాయుడు, కానిపాకం మాజీ పంచాయతీ సర్పంచ్ మధుసూదన్ రావు, పూర్ణచంద్రరావు, చిట్టి బాబు నాయుడు, నరసింహనాయుడు,స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# హనుమంత హవనం ప్రాయశ్చిత్త హెూమం

కాణిపాకం,ఫిబ్రవరి 3 స్వర్ణ సాగరం

హనుమంత హవనం ప్రాయశ్చిత్త హెూమం. కాణిపాకం శ్రీ వరసిద్ది వినాయక స్వామివారి దేవస్థానం ఆలయం నందు గల శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయమును దాతలు ఎం. అనిల్ , యు ఎస్ ఏ వారు ఆలయ పునర్నిర్మాణము 1, కోటి 10, లక్షల రూపాయలతో పునర్నిర్మానం చేపట్టడం జరుగుతుంది, కావు సోమవారం శ్రీ వీరాంజనేయ స్వామి బాలలయము మహెూత్సవము పూజ చివరి రోజు బాలాలయ స్వామి వారి విశ్వరూప దర్శనం, యాగశాల ఆరాధన, హనుమంత హవనం, ప్రాయశ్చిత్త హెూమం, మహా పూర్ణాహుతి, మహా కుంభ ప్రోక్షణ, అగ్ని ఉద్వాసన, మొదలగును పూజలు వైభవంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ మరియు దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ ఈ.ఈ వెంకట నారా యణ, ఆలయ ఏఈఓ రవీం ద్రబాబు, సూపర్డెంట్లు వాసు, స్థానిక నాయకులు, అర్చకులు, వేద పండితులు, పాల్గొ న్నారు.







# “నారా లోకేష్ బాబు సారధ్యంలో ‘ విద్యారంగంలో సమూల మార్పులు



## బాలికలబీసీ వసతి గృహంలో ఎస్ ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యేసోమిరెడ్డి

పొదలకూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 3

నారా లోకేష్ విద్యాశాఖ ద్వారా సమూల మార్పులు చోటు చేసుకుంటున్నాయనిసర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం మండలంలోని బిసి బాలికల వసతి గృహాలలో ఎస్.ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్ ను ఎమ్మెల్యే సోమిరెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 9 10 తరగతి విద్యార్థులకు నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయులతో వీడియో పాఠాలు నేర్పుతారన్నారు రాష్ట్రంలో నూట మూడు సెంటర్లు ఉండగా జిల్లాలో నాలుగు అందులో రెండు పొదలకూరులో ఉన్నాయని తెలిపారు బీసీ హాస్టల్ విద్యార్థినుల కోసం అన్ని వసతులతో కూడిన భవనాన్ని అందుబాటులోకి తెస్తామన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ఆయా శాఖల అధికారులు ఉన్నారు

# ప్రజల వద్దకే వైద్యం కార్యక్రమం



స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి ఫిబ్రవరి 3:-

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం తీర్థం పీహెచ్ సి పరిది లో ఉన్న ఆలపల్లి గ్రామములో డాక్టర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో “104 “ప్రజలవద్దకు వైద్యం” కార్యక్రమము జరుపబడినది. ఈ కార్యక్రమంలో దీర్ఘకాలిక వ్యాధు లైన అధికరక్తపోటు, షు గర్ వ్యాధులు మరియు సీజనల్ వ్యాదుల అయిన జ్వరము, దగ్గు ,జలుబు ,విరేచనాలు,గురించి, అలాగే “క్యాన్సర్ ను నివారించవచ్చు” ( NCD 3 0) ఈ స్క్రీనింగ్ పరీక్షలు కచ్చితంగా చేసుకోవాలని అందుకు ప్రజలందరూ సహకరించాలి అని, వ్యక్తిగత శుభ్రత, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో సిహెచ్ఓ సునంద , ఏఎన్ఎం యాస్మిన్ , ఆశాలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు 226 అర్జీలు :జిల్లా కలెక్టర్

చిత్తూరు,స్వర్ణసాగరం,ఫిబ్రవరి 3



పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివిద శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి,అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, డి ఆర్ ఓ మోహన్ కుమార్, చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు పని చేయాలని, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు.

మొత్తం: 226 అర్జీలు: ఇందులో శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవిన్యూ శాఖకు సంబంధించి - 171, పంచాయతీ శాఖ - 1, పోలీస్ శాఖ - 16, సాంఘీక సంక్షేమ శాఖ - 1, పశు సంవర్ధక శాఖ - 2, విద్యాశాఖ - 2, డి సి హెచ్ ఎస్ - 1, డి ఆర్ డి ఏ - 18, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ - 4, ఏ పి ఎస్ పి డి సి ఎల్ - 2, డి ఎస్ ఓ - 2 , రహదారులు మరియు భవనముల శాఖ - 1, కాలుష్య నివారణ శాఖ - 1, జాతీయ రహదారుల శాఖ - 2, ఎస్ ఈ పంచాయతీ రాజ్ - 1, ఎం పి డి ఓ జి డి నెల్లూరు - 1 వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, డి ఆర్ ఓ, ఆర్ డి ఓ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిద శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేలపట్టు పక్షుల అభయారణ్యం అభివృద్ధికి రూ.10 లక్షల విరాళమిచ్చిన శ్రీసిటీ ఫౌండేషన్

శ్రీసిటీ,స్వర్ణ సాగరం ఫిబ్రవరి 03, 2025:

ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవాన్ని (ఫిబ్రవరి 2) పురస్కరించుకుని, శ్రీసిటీ ఫౌండేషన్ తన కార్పొరేట్ సామాజిక బాధ్యతలో (సీఎస్ఆర్) భాగంగా అటవీ శాఖకు ?10 లక్షలు విరాళమిచ్చింది. తిరుపతి జిల్లాలో వలస పక్షులకు కీలక ఆవాసమైన నేలపట్టు పక్షుల అభయారణ్యంలో మౌళిక సదుపాయాల కల్పన, సందర్శకుల వసతుల పెంపుకు ఈ విరాళం తోడ్పడనుంది. సోమవారం సూళ్లూరుపేట డీఎఫ్‌వో హారిక, ఇతర అటవీ అధికారుల సమక్షంలో శ్రీసిటీ ఫౌండేషన్ డైరెక్టర్ (సీఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి విరాళం చెక్కును తిరుపతి సర్కిల్ ఫారెస్ట్ కన్సర్వేటర్ సి.సెల్వం కు అందజేసారు.పర్యావరణ పరిరక్షణ పట్ల శ్రీసిటీ అంకితభావాన్ని ఉద్ఘాటించిన నిరీషా, ప్రకృతి పరిరక్షణకు శ్రీసిటీ కమ్యూనిటీ నుండి కోటి విరాళమివ్వాలన్న ప్రయత్నంలో భాగంగా నేడు రూ.10 లక్షలతో మొదటి అడుగు వేసినట్లు వ్యాఖ్యానించారు. జీవవైవిధ్యాన్ని పరిరక్షించడంలో చురుగ్గా భాగస్వాములు కావాలని ఇతర పరిశ్రమలను కోరుతున్నామన్నారు. పారిశ్రామిక ప్రగతి సుస్థిరతతో కలిసి సాగాలన్నారు. నేలపట్టు పక్షుల అభయారణ్యం కోసం చేస్తున్న ఈ సాయం, పర్యావరణ పరిరక్షణ మరియు పచ్చదనం పట్ల తమ నిబద్ధతకు సాక్ష్యంగా ఆమె పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణలో శ్రీసిటీ ఫౌండేషన్ నిరంతర మద్దతును ప్రశంసించిన సెల్వం, సీఎస్ఆర్ లో భాగంగా విరాళం అందచేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ప్రాంతంలో స్థిరమైన అభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడంలో శ్రీసిటీ పాత్రను ఈ కార్యక్రమం మరింత బలపరుస్తుంది.




# శాంతిపురం మండలసంచార జాతుల విస్తృతస్థాయి సమావేశం

సంచార జాతులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాలి

సంచార జాతులను భారత రాజ్యాంగం మూడవ షెడ్యూల్లో చేర్చాలి

ఏపీ సంచారజాతుల సంఘం అధ్యక్షులు పి రవి గారు

శాంతిపురం స్వర్ణ సాగరం న్యూస్

శాంతిపురం మండలంలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో చిత్తూరు జిల్లా సంచార జాతుల అధ్యక్షుడు ఎస్ కృష్ణమూర్తి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ సంచార జాతుల అధ్యక్షుడు పి రవి గారు హాజరయ్యారు ఆయన మాట్లాడుతూ ఎంబీసీ కులాల ఐక్యతగా మనకు రావాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే పాలాలను హక్కులను సాధించుకోవడానికి అదే విధంగా మనలో ఉండే అత్యంత వెనుకబడిన కులాలను అన్ని విధాల అభివృద్ధి చెందడానికి వచ్చే రుణాలు కావచ్చు బీసీ కార్పొరేషన్ ద్వారా వచ్చే రుణాలు కావచ్చు ఇవన్నీ కూడా మీరు ఉపయోగించుకొని అందరు కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మన సంచారం జాతులకు ప్రత్యేక కార్పొరేషన్ ద్వారాభారతదేశంలో ఎక్కడ లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో 2016జీవో నెంబర్ 70ద్వారా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు మనకు ప్రత్యేక కార్పొరేషన్ పెట్టి మనకు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి మొదటగా 60కోట్లు శాంక్షన్ చేశారుకాబట్టి తర్వాతమళ్ళీ 100 కోట్లు శాంక్షన్ చేసి 30 వేల కుటుంబాలను ఆదుకున్నారని ఇప్పుడుకూడా ప్రత్యేక కార్పొరేషన్ కి ఎక్కువ రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది కాబట్టి అందరూ కూడా వ్యాపారాలు చేసుకుని డబ్బులు సంపాదించి సమాజంలో గౌరవంగా జీవించాలని మన పిల్లలందరూ కూడా బాగా చదవాలని చదువుకుంటే అన్ని వస్తాయనిమనం కూడా చదువుకునే ఉద్యోగాలు చేస్తూ వ్యాపారాలు చేస్తూ మన కులాలు కూడా సమాజంలో గౌరవంగా జీవించాలని మిమ్మల్ని అందరిని కోరుకుంటున్నాను అన్నారు అదేవిధంగా శాంతిపురం మండలంలో కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది మండల కన్వీనర్ గా కే బాలాజీ ప్రధాన కార్యదర్శిగా రమణ అధికార ప్రతినిధిగా ఎస్ యువరాజు ప్రచార కార్యదర్శిగా డి మంజునాథ్ ని నియమించారు ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ జయరాం మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ నాగరాజు పాల్గొన్నారు



# అర్హులైన వారికి మంజూరు చేస్తాం,అని హామీ

స్వర్ణ సాగరం కె వి బి పురం:



కెవిబి పురం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు వి థామస్ జిల్లా ఇంచార్జ్ అనగాని సత్యప్రసాద్ మంత్రి తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు శ్రీకాళహస్తి ఆర్డిఓ బానుప్రకాష్ రెడ్డి కలసి గతంలో కళాత్తురు దళితులకు సర్వే నెంబర్ 329 ఇండ్లు స్థలాలు 1991,2008 కేటాయించిరు కార్యరూపం దాల్చలేదు,కావున అర్హులైన ప్రతి ఒక్కరుకి ఇండ్లు స్థలాలు ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అందుకు వారు కచ్చితంగా అర్హులైన వారికి మంజూరు చేస్తాం,అని హామీ ఇచ్చారు.

# శ్రీను వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సాయం అందించిన స్నేహితులు

1,లక్ష 10,వేలు ఆర్థిక సహాయం

స్పందించిన హృదయాలకు కృతజ్ఞతలు మామిడి నాగరాజు..

స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 03



డోర్నకల్ పట్టణానికి చెందిన రెడ్డబోయిన శ్రీనివాస్ కు ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో వైద్య ఖర్చుల కోసం సుమారు పది లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని డాక్టర్ తెలపడంతో ఆర్థిక సహాయం చేయాలని స్నేహి తులు ఎ ాట్సాప్ వేదికగా దాతల నుంచి సేకరి ంచిన లక్ష పదివేల రూపాయలను, సోమవారం హైదరాబాద్ లోని ఏ ఐ జి, హాస్పిటల్ వద్ద రెడ్డబోయిన శ్రీను సతీమణి రమాదేవికి, శ్రీను స్నేహితులు మామిడి నాగరాజు, సాధనల రాము,సుర మధు,మాముడి సాంబ మూర్తి, అందచేశారు. వారు చేసిన సహాయానికి బాధితులు కన్నీటితో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మామిడి నాగరాజు మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా రెడ్డబోయిన శ్రీను అరోగ్య పరిస్థితులపై ప్రచారం కావడంతో స్పందించి ఎవరికి తోచిన అంత వారు అర్థిక సహాయం అందచేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు ..

# ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలంలో నూతన ట్రాన్స్ఫార్మర్ నిర్మాణం



స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట ఫిబ్రవరి 3 :

సూళ్లూరుపేట పట్టణంలోని కోళ్లమిట్ట ప్రాంతంలో గత కొంతకాలంగా విద్యుత్ సమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని స్థానిక శాసనసభ్యులు నేలవల విజయశ్రీ దృష్టికి రావడంతో తక్షణం సానుకూలంగా స్పందిస్తూ.సోమవారం స్థానిక శాసనసభ్యులు నేలవల విజయశ్రీకు కోళ్ల మిట్ట ప్రాంతవాసులు ట్రాన్స్ఫార్మరం మొత్తం ప్రారంభోత్సవానికి ఘన స్వాగతం పలుకుతూ శాలువాలు కప్పి ఆహ్వానం పలికారు.గత ప్రభుత్వంలో పంచాయతీ బావి ఆక్రమించిన కొందరు నేతలపై స్థానికులు పలుమార్లు ఫిర్యాదు అందించినప్పటికీ గత ప్రభుత్వంలో ఎలాంటి ఫలితం దక్కకపోవడంతో స్థానికులకు నిరాశ ఎదురిందని స్థానికులు తెలిపారు.పంచాయతీ స్థలమును ఆక్రమించుగా స్థానికులు అడ్డుకోవడంతో తమ సొంత స్థలమని బాహాబాహీకి దిగిన యువర్ స్థాయిలో దుమారంరేకెత్తించింది.సదరు పంచాయతీ స్థలములో నూతన ట్రాన్స్ఫార్మరంను నిర్మించి ఆ ప్రాంతవాసులకు విద్యుత్ సమస్య నుండి ఊరట కల్పించడం జరిగిందని స్థానిక శాసనసభ్యులు నెలవల విజయ్ శ్రీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలను తీర్చే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.తెదేపా ప్రభుత్వం అనునిత్యం ప్రజలకు చేరువలో ఉండి తమ ప్రభుత్వంలో ప్రజా పాలన అంటూ పేర్కొన్నారు.

# శ్రీకాకుళం ఎమ్మెల్యే శంకర్ కి స్వామి వారి ప్రసాదాలు అందజేత

కాణిపాకం ఫిబ్రవరి 3 స్వర్ణ సాగరం



శ్రీకాకుళం ఎమ్మెల్యే శంకర్ కి స్వామివారి ప్రసాదం అందజేత. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నుండి శ్రీకాకుళం వెళ్లిన స్వామి వారి ప్రచార రథమునకు శ్రీకాకుళం లో ఎమ్మెల్యే శంకర్ పూజా కార్యక్రమం నిర్వహించారు, అనంతరం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి తీర్థ ప్రసాదాలను అర్చకులు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# "పల్లిపాడు రీచ్ లో అక్రమంగా 'ఇసుక దందాలు'

తహసిల్దారుకు ఫిర్యాదు చేసిన బిజెపి

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 3



కోవూరునియోజకవర్గ ఇందుకూరుపేట మండలం పరిధిలోని పల్లిపాడు గ్రామం ఇసుక రిచ్ నుండి అక్రమంగా ఇసుక దందాలు పై బీజేపీ మండల అధ్యక్షుడు కైలాసంశ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక మండల కార్యాలయం లో తహసీల్దార్ కృష్ణ ప్రసాద్ కు దువ్వూరు రామ్మోహన్ రెడ్డి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మిషనరీ ద్వారా రిచ్ నుండి ఇసుకను అక్రమంగా. తరలిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారుభావితరాలకు ఇసుకంటే ఏందో తెలియపరిచే రోజులు వస్తాయని.ఇదేవిధంగా తరలిస్తే భూగర్భ జలాలు అంతరించిపోతాయని మీడియా ముందు వాపోయారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సతీష్ రెడ్డి, వెంకట్రావు, శివప్రసాద్, అనిల్ కుమార్, వెంకటశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర జెండా పోరాటాల ఫలితంగానే భూములు వచ్చాయి



కన మనంబేడు భూములను పేదలకు ఇళ్ల స్థలాలుగా పంచాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్

బుచ్చినాయుడు కండ్రిగ ఫిబ్రవరి 3 ( స్వర్ణ సాగరం )

ఎర్రజెండా పోరాటాల ఫలితంగానే దేశంలో అనేక చట్టాలు వచ్చాయని ఆ చట్టాల ద్వారానే పేద ప్రజలకు కార్మికుల కర్షకుల మహిళా విద్యార్థి యువజన లకు రక్షణగా ఉంటున్నాయని అలాంటి చట్టాలను నేటి ప్రభుత్వాలు నీరుగారుస్తూ చట్టాలను దుర్వినియోగం చేస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి తీవ్రంగా దుయ్యబట్టారు సోమవారం ఉదయం 11 గంటలకు బీఎన్ కండ్రిగ మండలంలో కన మనంబేడు దళితవాడ ఉన్నటువంటి పేదలకు ఇంటి స్థలాలు అర్జీలు రాశారు ఈ సందర్భంగా ప్రభుత్వ భూములు నుండి ఎమ్మార్వో కార్యాలనికి అర్జీదారులు వెళ్లి ధర్నా నిర్వహించారు ఈ ధర్నాని ఉద్దేశించి సీపీఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ కనమనంబేడు గ్రాములక్కదాకుల సర్వే నంబర్ 252.253.254 గల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ భూమిని భూకబ్జాదారులు ఆక్రమించి ప్రభుత్వ భూములు కంచి వేసుంటే పోలీసులు గాని రెవెన్యూ అధికారులు చూసిచూన్నట్టుగా వ్యవహరించారని ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆ గ్రామంలో ఉన్నటువంటి దళితులు కంచిని తొలగిస్తే 10 మంది దళితులపై అక్రమ కేసులు పెట్టడం అధికారులు భూకబ్జాదారులకు కొమ్ము కాస్తూ ఉన్నారని ఆరోపించారు తక్షణమే దళితులపై పెట్టినటువంటి కేసును వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే ప్రభుత్వం ఆ భూమిని దళితులకు ఒక్కొక్కరికి 3 సెట్లు జాగాలు ఇవ్వాలని రెవిన్యూ అధికారుల డిమాండ్ చేశారు సిపిఐ సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి చిన్ని రాజు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలలో ప్రధానంగా దున్నేవాని కే భూమి నినాదం తో లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సీపీఐ కి ఉందన్నారు. ఆ పోరాటాల ఫలితంగానే ఇల్లు లేని నిరుపేద లందరికీ ఇంటి స్థలాలు పంచిన ఘన చరిత్ర సిపిఐ దని సిపిఐ పోరాట ఫలితంగానే నేడు పాలకులు పేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సీట్లు పట్టాలు మంజూరుకు శ్రీకారం చుడుతున్నాయని అన్నారు. ప్రభుత్వాలు పక్షపాత వైఖరి బుద్ధితో పేదలను మోసం చేస్తున్నారని అందుకోసమే సిపిఐ పార్టీగా ప్రభుత్వ పోరంబోకు భూముల్లో ఎర్రజెండాలు పాతి ఇల్లు లేని నిరుపేద లందరికీ ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టబోతున్నదని అందుకోసం అర్హులైన పేదలను గుర్తించడానికి ఇళ్ల స్థలాల దరఖాస్తులను పేదవారి దగ్గరనుంచి స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు ఫిబ్రవరి 10వ తేదీన ఇళ్ల స్థలాల కోసం జరిగే పోరాటంలో ఇండ్లు లేని నిరుపేదలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కత్తి రవి మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య గ్రామ సర్పంచి షణ్ముగం %జ%రమణయ్య ముని చంద్ర ధనంజయులు దేవకుమార్ గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ షిరిడి సాయిబాబా స్వామి భక్తి గీతం ఆవిష్కరణ.



నెల్లూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 3

వసంత పంచమిని పురస్కరించుకొని సోమవారం గాంధీ బొమ్మ వద్ద గల సాయిబాబా మందిరంలో శ్రీ షిరిడి సాయిబాబా స్వామి భక్తి గీతాన్ని నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయప్రకాష్ అరవ రామ్మోహన్రావు ఆవిష్కరించారు. ఈ గీతాన్ని రచయిత సంగీత దర్శకులు రాంప్రసాద్ రేవూరు రూపొందించి గానం చేశారు. గతంలో రాంప్రసాద్ ఎన్నో సాయిబాబా ఇతర దేవతలకు సంబంధించిన గీతాలను రూపొందించి గానం చేయడం జరిగింది అని జయప్రకాష్ అన్నారు రామ్మోహన్ రావు మాట్లాడుతూ సమాజంలో పెను మార్పులు వచ్చిన భక్తి విషయంలో ఎలాంటి మార్పు రాలేదని సాయిబాబా భక్తి తత్వం రోజురోజుకు పెరిగిపోతుందని ఆయన అన్నారు. ప్రపంచంలో ఎక్కువ దేవాలయాలు ఉన్నా వాటిలో సాయిబాబా మందిరం ఒకటని ఆయన ప్రశంసించారు. మానవుల్లో పరివర్తన ఆత్మవిశ్వాసం భక్తి పెంపొందించేందుకు ఇలాంటి భక్తి గీతాలు ఎంతగానో ఉపయోగపడతావని ఆయన అన్నారు.యువత ఈ భక్తి గీతాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వి ఎల్ ఎన్ ప్రసాద్ అలహరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ సబ్సిడీ రుణాలపై ప్రెస్ మీట్ నిర్వహించిన బొమ్మనబోయిన వెంగయ్య

**సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 03.**

సిఎస్పురం మండలంనకు బీసీ, కాపు, ఈ డబ్ల్యూ ఎస్ సామాజిక వర్గాలు స్వయం ఉపాధి పొందుటకు ఆర్థికంగా వెనుకబడిన పేదరిక నిర్మూలన కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బిసి కార్పొరేషన్, కాపు కార్పొరేషన్ మరియు ఈ డబ్ల్యూ ఎస్ బ్యాంకు లోన్స్ లు 50 శాతం రాయితీతో బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు కొరకు మార్గదర్శకాలు జారీ చేసిందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంగయ్య ప్రెస్ మీట్ లో తెలిపారు. ఈ సందర్భంగా వెంగయ్య, మండల క్లస్టర్ ఇన్చార్జి ఎన్సీ మాలకొండయ్య, బొబ్బూరి రమేష్, బత్తుల వెంకటాద్రి , కోనంగి వెంకట కొండయ్య మాట్లాడుతూ ఆర్థికముగా వెనుకబడిన కుటుంబాలు స్వయం ఉపాధి పొందుటకు ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ప్రణాళికను రూపొందించి తొలుత బ్యాంకు లింకేజీ తో సబ్సిడీ రుణాలను కార్పొరేషన్ ల ద్వారా వివిధ రకాలుగా స్వయం ఉపాధి పొందుటకు యూనిట్లు ఏర్పాటు చేసిందని అలాగే బీఫార్మసీ చేసి అర్హత కలిగిన నిరుద్యోగులకు జనరిక్ మందుల దుకాణాలను ఏర్పాటు చేసేందుకు రుణాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన బిసి ఈడబ్ల్యూఎస్ లబ్ధిదారులు వారి సమీప బ్యాంకు పరిధికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు ఆధార్ కార్డు రేషన్ కార్డు బి సి ఈ డబ్ల్యూ సర్టిఫికెట్లు ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ద్వారా తేదీ 7 ఫిబ్రవరి 2025 లోపు అలాగే కాపులకు సంబంధించిన అర్హత కలిగిన లబ్ధిదారులు బ్యాంకు పరిధికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం 6 ఫిబ్రవరి 2025 లోపు ఓబి ఎంఎంఎస్ లేదా ఆన్లైన్ బెనిఫిసియర్ మానిటరింగ్ సిస్టం వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.



## శివ మాలధారణ స్వాములకు భోజనవితరణ



**సి.యస్.పురం,స్వర్ణసాగరం, ఫిబ్రవరి 03:**

సిఎస్పురం పట్టణంలోని శివాలయంలో శివమాల ధరించిన భక్తాదులకు శివాలయంలో స్వామి సన్నిధిలో భోజనావితరణ కార్యక్రమమును భిక్ష దాత సిఎస్పురం పట్టణం నకు చెందిన గాజుల తిరుపతయ్య శ్రీమతి రత్తమ్మ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గాజుల తిరుపతయ్య కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. తదుపరి శివమాల భక్తాధులు తిరుపతయ్య కుటుంబ సభ్యులను స్వామివారి పట్టు వస్త్రాలతో సత్కరించి సన్మానించారు. అనంతరం శివ మాలధారుల స్వాములకు అన్న ప్రసాదమును వడ్డించి స్వామివారి అన్న ప్రసాదమును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శివ మాలధారణ స్వాములు మన్నేపల్లి రవి, తోట వెంకటేశ్వర్లు శివస్వాములు, శివ భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెంట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపాలి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్



**కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 03:**

హెల్మెంట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపాలని కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యస్వంత్ అన్నారు. సోమవారం ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనిగిరి పట్టణంలో కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్ ఆధ్వర్యంలో ప్రజలకు హెల్మెంట్ దరించడం పై ఆవగాహన కల్పించ్చారు. హెల్మెంట్ ధరించి ప్రయానించే వాహనదారులకు డీఎస్పీ గులాబీ పువ్వు ఇచ్చి అభినందించ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలు హెల్మెట్ లేకుండా ప్రయానిస్తే అనేక అనర్ధాలు మోటార్ వెహికల్ యాక్ట్ చట్టం ప్రకారం విధించే శిక్షలు గురించి తెలియజేశారు. అనంతరం హెల్మెట్లు ధరించని వారిని హెచ్చరించి ఇకపై హెల్మెట్లు ధరించకపోతే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో కనిగిరి సీఐ ఖాజావాలి, హనుమంతుని పాడు ఎస్ ఐ మాధవురావు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ స్టేషన్లో రికార్డులను పరిశీలించిన ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య



**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 03:**

ధర్మవరం పట్టణంలోని ఎక్సైజ్స్టేషంను ఆకస్మికంగా జిల్లా ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్లో గల పలు రికార్డులను వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మద్యం దుకాణాల్లో మద్యాన్ని ఎమ్మార్పీ ధరలకే విక్రయించే విధంగా చర్యలు చేపట్టాలని, ఆకస్మిక తనిఖీలు కూడా చేపట్టాలని ఎక్సైజ్ సీఐ చంద్రమణిని ఆదేశించారు. అనంతరం కార్యాలయ ఆవరణములో గౌడ కులస్తులతో సమావేశాన్ని నిర్వహించి కల్లు గీత కార్మికులకు గౌడ కులస్తులకు మద్యం షాపులకు కేటాయించిందని, వీటిని ఈనెల 5వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా టెండర్ దాఖలు చేయాలని తెలిపారు. ఈనెల 7వ తేదీ కలెక్టర్ సమక్షంలో లాటరీ తీయడం జరుగుతుందని తెలిపారు.

## మున్సిపల్ పాఠశాలలో పనిచేస్తున్న ఆయాల వేతనాలు వెంటనే మంజూరు చేయాలి

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 03:**



మున్సిపల్ పాఠశాలలందు పనిచేస్తున్న ఆయాలకు గతనాలుగు నెలలుగా వేతనాలు రాకపోవడంతో సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జే.వి రమణ సిఐటియు మండల కన్వీనర్, టీ.అయూబ్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలలందు పనిచేస్తున్న కంటెంజెంట్ ఆయాలకు అక్టోబర్ నెల నుంచి ఇప్పటివరకు వేతనాలు రాకపోవడంతో వారి కుటుంబాలు అనేక రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారని, చాలీచాలని వేతనాలతో ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నారని, వారి కుటుంబాలు పోషించుకోవడానికి అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని. ప్రభుత్వ రంగాలలో పనిచేస్తున్న అతి తక్కువ వేతనం కేవలం 4000 రూపాయలతో వారు చాలా కష్టాల పాలవుతున్నారని ఇటువంటి చిరు ఉద్యోగులకు ప్రతినెల ఐదో తారీకు లోపు వేతనాలు మంజూరు చేయాలని వారు ఈ సందర్భంగా కమిషనర్ కి విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ ప్రమోద్ మాట్లాడుతూ రెండు రోజులలోపు వారి వేతనాలను మంజూరయ్యేటట్లు చర్యలు చేపడతానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎల్ ఆదినారాయణ, ఎస్. హైదర్ వలీ, స్కూలు ఆయాల కమిటీ నాయకులు. చౌడమ్మ, జయమ్మ, ప్రమీల, నాగలక్ష్మి, నాగరత్న, నాగమ్మ, గంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వేలూరు గంగమ్మ కుంభాభిషేక పూజలు



**శ్రీకాళహస్తి, స్వర్ణసాగరం**

పిచ్చాటూరు మండలంలోని వేలూరులో నిర్మించిన గంగమ్మ ఆలయంలో ఘనంగా కుంభాభిషేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు తనయులు ఎస్ సి వి దిలీప్ నాయుడు పిచ్చాటూరు మండలం మాజీ జడ్పిటసి సుమాంజలి ఆహ్వానం మేరకు సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయం కార్యనిర్వాహకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదం ఆందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు రాజానాయుడు, ఢిల్లీ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ల ప్రత్యేక సమావేశం

**దర్శి, స్వర సాగరం, ఫిబ్రవరి 03:**

దర్శి మండల గ్రేస్ పాస్టర్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ నూతన కమిటీ బుదవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బసవాపురం యన్ సిటీయం చర్చిలో మండలంలోని పాస్టర్ల ప్రత్యేక సమావేశం దర్శి రీజియన్ అధ్యక్షులు జి.కృపానందం ఎన్. ఏసన్న అధ్యక్షతలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవ సేవకులు ఐక్యత కలిగి ఉండి దేవుడు చూపిన సన్మార్గంలో ప్రజలను నడిపించేందుకు కలసికట్టుగా కృషి చేయాలని కోరారు. అనంతరం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రెసిడెంట్ గా జి. పౌలు, వైస్ ప్రెసిడెంట్ గర్నపూడి లివింగ్ స్టన్, సెక్రెటరీ మల్లెల యోహాను, జాయింట్ సెక్రెటరీ గొంగటి రాజేష్, ట్రెజరర్ బి ప్రభుదాస్, అధ్యక్షులుగా మేక లూకాబాబు, బండి మార్క్ ముఖ్య సలహాదారులుగా గజ్జ రాజారత్నం, గోన డానియల్, రికార్డింగ్స్ సెక్రెటరీ కొమ్ముల యోహాను ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.





ప్రకాశం
ఒంగోలు గుంటూరు శ్రీసత్యసాయి
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9966555303

## కౌన్సిలర్ల సమావేశంలో పాల్గొన్న ఎస్ ఎల్ ఈరలక్కప్ప



**మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 03**

హిందూపురం మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఆదేశాల మేరకు హిందూపురం సమన్వయకర్త దీపిక ఆధ్వర్యంలో హిందూపురం పార్టీ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు మున్సిపల్ కౌన్సిలర్ల సమావేశంలో పాల్గొన్న మడకశిర నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప. వారి వెంట రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా కార్పొరేషన్ అధ్యక్షులు రంగేగౌడ్ గౌడ్, శ్రీ సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జమానిపల్లి నరసింహమూర్తి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సత్యనారాయణ, మల్లేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అయోధ్యలో దళిత యువతిపై హత్యాచారం చేసి కిరాతకంగా హత్య చేసిన వారిని ఉరితియ్యాలి డి ఎచ్ పి ఎస్ డిమాండ్

### బాధిత యువతి కుటుంబానికి న్యాయం చేయాలి డి ఎచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం అర్ హనుమంతు.



**మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 03**

అయోధ్య సమీపంలోని ఓ గ్రామానికి చెందిన 22 ఏళ్ల యువతి గురువారం రాత్రి భాగవతం వినేందుకు ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదనీ ఆ దళిత యువతినీ హత్యాచారంచేసి కళ్ళు పీకేసి అతి కిరాతకంగా హత్య చేసిన వారిని వెంటనే ఎన్కౌంటర్ చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవ స్థాపక అధ్యక్షుడు ఎం అర్ హనుమంతు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు శనివారం ఆమె మృత దేహాన్ని అత్యంత దారుణ స్థితిలో గ్రామ సమీపంలోని ఒక కాల్వలో గుర్తించారని కాళ్ళు చేతులు విరగ్గొట్టి,కళ్లను పీకేయడమే కాక ఆ యువతి ఇతర శరీర భాగాల్లో పలు చోట్లా తీవ్ర గాయాలు చేసి చంపడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన 78 కావోస్తున్న నేటికీ దళితులకు సామాజిక భద్రత కల్పించ డంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. యువతి యువతి బంధువులు అదృశ్యమైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా అక్కడి పోలీసులు సరిగ్గా స్పందించలేదని వారి కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారనీ పోస్టుమార్టం నివేదిక కోసం ఎదురు చూస్తున్నామని ఆ అనివేదిక వచ్చాకే నిజానిజాలు తేలుతాయని పోలీసులు. చెబుతున్నారూ ఇంత భయానక సంఘటన జరుగుతుంటే అయిద్యలో కొలువుదీరిన ఓ మర్యాద రామాయ్యా ఓ సీతమ్మ తల్లీ మీరెక్కడ డాకున్నారని అంటూ రోదించారు. బాధిత కుటుంబానికి తక్షణమే న్యాయం జరగాలని హెచ్చరించారు. లోకసభ లో ఈ విషయం పై దళిత ఎంపీలు ప్రధాని మోదీ దృష్టికి తీసుకెల్లాలని చెప్పారు. దేశంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూసుకోవాలన్నారు.

## రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వెంకటేశ్వర రావును మర్యాదపూర్వకంగా కలిసిన శాసనాల వీరబ్రహ్మం




**ఒంగోలు స్వర్ణ సాగరం,03:**

మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ నూతన చైర్మన్ గా నియమితులైన అనంతరం మొదటి సారిగా ఏ బి వెంకటేశ్వర రావు ఒంగోలు వచ్చారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం ఆయనను మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఈదర హరిబాబు నేతృత్వంలో జరుగుతున్న ఎన్ టి ఆర్ కళా పరిషత్ నాటిక పోటీల కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్య అతిథిగా ఏబి వెంకటేశ్వర రావు ఇక్కడకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వేంకటేశ్వర రావు కు హరిబాబు స్వాగతం పలికారు.

## హిందూ స్మశాన వాటికకు స్థలం కావాలని అధికారులకు వినతిపత్రం అందజేత

**గుడిబండ , స్వర్ణ సాగరం, జనవరి 03:**



కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో గ్రామస్థాయి రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చేపట్టిన కార్యక్రమం లో భాగంగా గుడిబండ మండలం రెవిన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రెవిన్యూ అధికారులకు గ్రామంలో హిందూ స్మశాన వాటిక ఏర్పాటు చేయవలసిందిగా డిప్యూటీ తహసీల్దార్ పి కళ్యాణ్ చక్రవర్తికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మరణాలు సంభవిస్తే ఖననం చేయడానికి స్మశాన స్థలం లేదని రెవెన్యూ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా కెంచమాంబ దేవి జలది ఉత్సవాలు



అమరాపురం స్వర్ణ సాగరం జనవరి 3

మండల పరిధిలో ఉదుగూరు గ్రామంలో వెలసిన కుంచిటిగ సోమేనహళ్ళి జానకల్లు గోత్రానికి చెందిన ఆరాధ్య దైవం శ్రీ కెంచమాంబ దేవి పెద్ద యాత్ర ఉత్సవాలు సందర్భంగా సోమవారం జలది ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణం నుండి గ్రామ సమీపంలోని ఉత్సవ మూర్తిని ఊరేగింపుగా తీసుకెళ్లి జలది ఉత్సవాలను వేలాది భక్తుల మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కెంచమాంబ సేవాసమితి సభ్యులు సిద్ధేశ్వర గౌడ్ ,గోవర్ధన్, మూర?ణ్ణప్ప, శివకుమార్, వీరలింగప్ప, చంద్రశేఖర్ గౌడ్ ,ప్రకాష్, జి కుమార్ ,వీరలింగప్ప, శివకుమార్,లింగరాజు ,హనుమంతరాయప్ప లు మరియు దేవాలయానికి సంబంధించిన అర్చకులు దేవాలయ యజమానులు ఈ కార్యక్రమం ఏర్పాట్లచేశారు.

# త్వరలో టిడ్కో గృహాలను పంపిణీ చేస్తాం



## -వేములపాటి అజయ్ కుమార్

శ్రీకాళహస్తి, స్వర్ణసాగరం

టిడ్కో గృహాలను త్వరలో లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని టిడ్కో గృహ కార్పొరేషన్ ఛైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ చెప్పారు. శ్రీకాళహస్తి పట్టణ శివారులో రాజీవ్ నగర్ వద్ద గల టిడ్కో గృహాలను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైసీపీ హయాంలో టిడ్కో గృహాలు ఒక్కటి కూడా లబ్ధిదారులకు పంపిణీ చేయలేదన్నారు. మౌళిక వసతులు కల్పించిన తరువాత అర్హులైన వారందరికీ ఈ ఇళ్లను పంపిణీ చేస్తామని వేములపాటి అజయ్ కుమార్ తెలిపారు. గతంలో జగన్ ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగానే టిడ్కో గృహాల పంపిణీ ఆపేశారన్నారు. శ్రీకాళహస్తిలో నిర్మించిన టిడ్కో గృహాలు చాలా బాగా ఉన్నాయని ఆయన కితాబిచ్చారు. అంతకు మునుపు టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్ ఆధ్వర్యంలో వేములపాటి అజయ్ కుమార్ కు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ... 2104లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు అప్పటి మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కృషితో శ్రీకాళహస్తి పురపాలక సంఘంలోని పేదలకు సుమారు 7వేలు ఇళ్లు మంజూరు చేయించారన్నారు. ఇందులో మొదటి దశలో 2,619 ఇళ్ల నిర్మాణం చేశారన్నారు. ఈ ఇళ్లకు మౌలిక వసతులు కల్పించే దశలో ప్రభుత్వం మారడంతో టిడ్కో ఇళ్ల పంపిణీ ఆగిపోయిందన్నారు. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం ఈ ఇళ్లను పంపిణీ చేయకుండా ఉద్దేశ్యపూర్వకంగానే నిర్లక్ష్యం చేసిందన్నారు. ఇళ్ల గోడలకు వైసీపీ రంగులు వేసి... లబ్ది పొందాలని చూసిందన్నారు. ఇపుడు కూటమి ప్రభుత్వం ఏర్పడటంతో టిడ్కో లబ్ధిదారులు అందరూ ఆశగా ఎదురు చూస్తున్నారన్నారు. స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి కూడా టిడ్కో గృహాల పంపిణీ కోసంకృషి చేస్తున్నారన్నారు. టీడీపీ. జనసేన, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చొరవతో.. 13 ఏళ్ల తర్వాత గోపురం బాధితులకు నష్టపరిహారం చెల్లింపు

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి :





ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం రాజ గాలిగోపురం బాధితులకు సుమారు 13 సంవత్సరాలు తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మరియు దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు సాయంత్రం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి పరిపాలన భవనంలో రాజగాలి గోపురం బాధితులు అయిన ఆర్.ఎన్ మాల మరియు వి.సుశీలమ్మ బాధితులకు నష్ట పరిహారాన్ని దేవస్థానం కార్యనిర్వణాధికారి టి.బాపిరెడ్డి చెక్కులను అందజేశారు.

# పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేసిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్

పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేసేలా పోలీస్ అధికారులు కృషి చెయ్యాలి

సైబర్‌నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి

ట్రాఫిక్ నివారణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టి నివారించాలి

ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలిసులతో సమానం



గిద్దలూరు స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 03:

ప్రకాశం జిల్లా, మార్కాపురం సబ్ డివిజన్ పరిధిలోని గిద్దలూరు, కోమరోలు పోలీస్ స్టేషన్ లను సోమవారం జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ నిర్వహణ, పరిసర ప్రాంతాలు, పోలీస్ పాత క్వార్టర్స్, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పాత పెండింగ్ కేసులు పురోగతి, దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నది మొదలగు అంశాలను గూర్చి ఆరా తీసి సదరు కేసుల ఛేదింపునకు దోహదపడే దర్యాప్తు విధానాలపై పోలీసులకు ఎస్పీ పలు సూచనలు చేసారు. స్టేషన్లో నిర్వహించే రికార్డ్స్ పెండింగ్ లేకుండా సక్రమంగా నిర్వహించాలని, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు ప్రాపర్టీని అధికారుల అనుమతితో డిస్పోసల్ చెయ్యాలని ఆదేశించారు. నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాల పాత్ర చాలా ముఖ్యమైందని, నేరాలు నియంత్రణకు చైన్ స్నాచింగ్ కేసులు సీసీ కెమెరాల ద్వారానే నేర స్తులను గుర్తించ వచ్చు నని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలిసులతో సమానమన్నారు. ప్రజ లకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా పగలు, రాత్రి ముమ్మరంగా గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలని, రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకో వాలన్నారు. పాత నేర స్థులు, సస్పెక్ట్ ల కార్య కలా పాలపై నిఘా ఉం చా లన్నారు. అసాంఘిక కార్యకలా పాలైన మట్కా, గ్యాంబ్లింగ్ తదితర నేరాలు జరగకుండా గట్టిగా చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరగాళ్ల ఉచ్చులో ప్రజ లు పడకుండా అవగాహన కార్యక్రమాలు చేప ట్టాలని ఎస్పీ ఆదేశించారు.



సైబర్ నేరగాళ్ల బారిన పడినవారు వెంటనే 1930కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. సిబ్బంది పని తీరు, వారి సమస్యలుపై ఆరా తీశారు. వృత్తి పరమైన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని క్రైమ్ రేటు ను మరింత తగ్గించేందుకు కృషి చేయాలని, కేసులను త్వరిత గతిన పూర్తిచేసి భాదితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో దొంగతనాల కట్టడిపై దృష్టి పెట్టాలి. సాయంత్రం వేళల్లో రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ లు నిర్వహించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ లో మొక్కల నాటి, ఆవరణ పరిశుభ్రంగా, పచ్చదనం ఆహ్లాదకరంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. గిద్దలూరు పాత పోలీస్ స్టేషన్ పోలీసు పెట్రోల్ బంకు కోసం కేటాయించిన స్థలాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ స్థలంలో పోలీసు పెట్రోల్ బంకు ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో సదరు స్థలమును జిల్లా ఎస్పీ పరిశీలించి, తదుపరి కార్యాచరనకై అధికారులకు పలు సూచనలు చేసినారు. నవీకరించిన కొమరోలు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ ను నూతన హంగులతో ఏర్పాటు చేసినారు. జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పీ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్, రూరల్ సీఐ రామకోటయ్య, కంభం సిఐ మల్లికార్జున రావు, ఎస్సై ఇమ్మానుయేలు, కొమరోలు ఇన్చార్జి ఎస్ఐ కోటేశ్వరరావు సిబ్బంది ఉన్నారు.

# టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో వార్షిక తనిఖీ నిర్వహించిన ఐ.జి సర్వ శ్రేష్ట త్రిపాఠి





స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, ప్రస్తుత స్థితిగతులపై ఆరా పలు రికార్డుల పరిశీలన

సాంకేతికతను అందిపుచ్చుకుంటూ కేసులను ఛేదించాలి

మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాల కట్టడికి ప్రత్యేక దృష్టి సారించాలి

అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాలను అడ్డుకట్ట వేసేలా పటిష్ట బీట్ సిస్టంను ఏర్పాటు చేయాలి

ఒంగోలు స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 03:

వార్షిక తనిఖీల్లో భాగంగా గుంటూరు రేంజ్ ఐజీ సోమవారం ఒంగోలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి రిసెప్షన్, లాక్ అప్ రూమ్, ప్రాపర్టీ స్టోర్ రూమ్, రికార్డు రూమ్ లను పరిశీలించి ఎఫ్ ఐ ఆర్ ఇండెక్స్, కేసు డైరీలను, రిజిస్టర్లు, పలు రికార్డులన్నీ పరిశీలించారు. స్టేషన్ పరిధిలో నేర శాంతి భద్రతల పరిస్థితి, నమోదైన కేసుల వివరాలను తెలుసుకొని వాటి ప్రస్తుత స్థితిగతులపై ఆరా తీశారు. పెండింగ్ కేసుల దర్యాప్తు, పురోగతి అడిగి తెలుసుకున్నారు. విచారణ దశలో ఉన్న గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులు, దీర్ఘకాలంగా కేసులు పెండింగ్ లో ఉండుటకు గల కారణాలను సమీక్షించి, క్వాలిటీ ఆఫ్ ఇన్విస్టిగేషన్ తో కేసుల్లో విచారణ వేగవంతం చేయడానికి అధికారులకు పలు సూచనలు చేశారు. సాంకేతికతను అందిపుచ్చుకుంటూ కేసులను ఛేదించాలని, ఒక నిర్దిష్ట ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని, ముద్దాయిలను అరెస్ట్ చేసి కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేసి బాధితులకు న్యాయం చేసేలా కృషి చెయ్యాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా నేరాలు నమోదవుతున్న ప్రాంతాల్లో అధికంగా గస్తీ నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని, దొంగతనాల నివారణకు రాత్రి సమయాల్లో పటిష్ట బీట్ సిస్టంను ఏర్పాటు చేయాలని, అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాలు ప్రత్యేక దృష్టి సారిస్తూ వాటిని అరికట్టాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకుంటూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేపట్టాలని, తీర ప్రాంతాల్లో పటిష్ట గస్తీ ఉంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, శాంతి భద్రతల సమస్యలు చోటు చేసుకోకుండా ఖచ్చితమైన నిఘా వ్యవస్థను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాల కట్టడిపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని అరికట్టాలని, పాత నేరస్థులు రిపీటెడ్ అఫెండర్స్ పై నిఘా ఉంచాలని, పెట్టి కేసులను నమోదు చేయాలని, రోడ్డు సేఫ్టీ నియమాలు, సైబర్ నేరాలు, చట్టాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్గించాలని ఆదేశించారు. పోలీసు స్టేషన్ కు వచ్చే బాధితులకు పూర్తి భరోసా ధైర్యాన్నిచ్చేలా పోలీసు అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలి. ఐ జి వెంట అడిషనల్ (ఎస్పీ అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు డీఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ బాబు, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు తాలూకా సీఐ అజయ్ కుమార్, ఎస్సీ, ఎస్టీ సిఐ సుబ్బారావు, ఎస్సైలు సిబ్బంది ఉన్నారు.

# వేడుకగా అక్షరాభ్యాసం



శ్రీకాళహస్తి, స్వర్ణసాగరం

వసంత పంచమి సందర్భంగా సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో అక్షరాభ్యాసం కార్యక్రమం వేడుకగా జరిగింది. ఆలయంలోని దక్షిణామూర్తి జ్ఞాన స్వరూపం కావడంతో ఆలయంలో అక్షరాభ్యాసం చేయించుకోవడానికి పలువురు తల్లిదండ్రులు పిల్లలతో విచ్చేశారు. ఈ సందర్భంగా అర్చకులు, వేద పండితులు మంత్రోచ్చారణతో అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లిదండ్రులు పిల్లల చేత ఓం నమశివాయ శివాయ నమః అనే మంత్రాన్ని పలకలపై రాయించడం జరిగింది. ఈ ప్రాంతంలో సరస్వతీదేవి ఆలయం లేకపోయినప్పటికీ శ్రీకాళహస్తీశ్వరాలయంలో దక్షిణామూర్తి ఉండడంతో అక్షరాభ్యాసం కార్యక్రమాలు తరచూ జరుగుతుంటాయి. దక్షిణామూర్తికి ప్రతి గురువారం విశేషంగా అభిషేకాలు కూడా జరుగుతాయి. గురువైన దక్షిణామూర్తి ఉండడంతో ఈ ఆలయంలో అక్షరాభ్యాసం చేయించుకోవడానికి విద్యార్థుల తల్లిదండ్రులు వస్తుంటారు.

# రమేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన స్టేట్ మైనారిటీ నాయకులు అరగొండ జి. కరీం, పైమాఘంకుమార్

తవణంపల్లి స్వర్ణసాగరం ఫిబ్రవరి 3.



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం తవణంపల్లి మండలం అరగొండ పంచాయతీ నల్లపరెడ్డి పల్లి గ్రామంలో కే.రమేష్ వయస్సు (47) సంవత్సరములు, ఆకస్మికంగా మృతి చెందారు. ఆకస్మికంగా మృతి చెందిన కె. రమేష్ మరణ వార్త తెలుసుకున్న జీ. కరీం రమేష్ కుటుంబానికి భరోసాగా అందుబాటులో లేకపోయినా నల్లపరెడ్డిపల్లి వార్డ్ మెంబర్ ఎస్.నాగరాజు ద్వారా ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం పంపించారు. అలాగే పైమాఘం గ్రామస్తుడు లైన్ ఇన్స్పెక్టర్ టి. కుమార్ రమేష్ తనతో స్నేహపూర్వకంగా ఉన్న కారణంగా మిత్రుడు రమేష్ కుటుంబానికి తనవంతుగా 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. మొత్తం 10,000/- రూపాయలను ,నల్లపరెడ్డి వార్డ్ మెంబర్ ఎస్.నాగరాజు మృతుడు రమేష్ కు టుంబ సభ్యులకు అందించారు. ఈ క్రమంలో గ్రామ పెద్దలు పి. చెంగయ్య , కె. బాలయ్య (మనం న్యూస్ రిపోర్టర్) హరి, సుకుమార్, భువనేశ్వర్,మార్కొండయ్య, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు. పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందుకున్న రమేష్ కుటుంబ సభ్యులు జీ.కరీం, టి కుమార్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బిజినెస్

### ఆకర్షిస్తున్న అల్ట్రావైలెట్ నయా బైక్.. సూపర్ ఫీచర్ల వివరాలివే!

ఎఫ్-77 సూపర్ స్ట్రీట్ అనేది బెంగళూరు ఆధారిత ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల తయారీ స్టార్టప్ అల్ట్రావైలెట్ ఆటోమోటివ్ రిలీజ్ చేసిన సూపర్ బైక్. పేరులో పేర్కొన్నట్లుగానే ఎఫ్-77 సూపర్ స్ట్రీట్ అల్ట్రావైలెట్ ఎఫ్-77 మ్యాక్ 2 పై ఆధారపడి పని చేస్తుంది. ఈ ఎలక్ట్రిక్ స్పోర్ట్స్ బైక్ భారతదేశంలో రూ.2.99 లక్షలు (ఎక్స్-షోరూమ్) వద్ద అందుబాటులో ఉంటుంది. అయితే ఈ బైక్ కోసం బుకింగ్లు ఫిబ్రవరి 1న ప్రారంభమయ్యాయి. అల్ట్రావైలెట్ ఎఫ్-77 సూపర్ స్ట్రీట్ డెలివరీలు మార్చి 2025లో ప్రారంభం కానున్నాయి. ఇక డిజైన్ విషయానికి వస్తే అల్ట్రావైలెట్ ఎఫ్-77 సూపర్ స్ట్రీట్ బైక్ మ్యాక్-2తో సమానంగా వస్తుంది. ఈ బైక్ ఎల్ఈడీ హెడ్ల్యాంప్, పెద్ద సైడ్ ప్యానెల్స్‌తో ఆకట్టుకుంటుంది. ఈ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్‌కు సంబంధించిన ఎర్గోనామిక్స్ ఇప్పుడు మార్చారు. అందువల్ల రైడర్ నిటారుగా కూర్చోవడానికి కొత్త హ్యాండిల్ బార్ సెటప్‌తో వస్తుంది. అల్ట్రావైలెట్ ఎఫ్-77సూపర్ స్ట్రీట్ బైక్ నాలుగు విభిన్న రంగుల్లో అందుబాటులో ఉంటుంది. ఈ బైక్‌ను మనం టర్బో రెడ్, ఆఫ్టర్ బర్నర్ ఎల్లో, స్టెల్లార్ వైట్, కాస్మిక్ బ్లాక్ కలర్స్‌లో కొనుగోలు చేయవచ్చు. అల్ట్రావైలెట్ ఎఫ్-77 సూపర్ స్ట్రీట్ ఫీచర్ల విషయానికి వస్తే ఈ బైక్‌లో ఎల్ఈడీ లైట్లు ఆకట్టుకుంటాయి. అలాగే స్మార్ట్ ఫోన్ కనెక్టివిటీతో కలర్ టీఎఫ్‌టీ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్‌తో పాటు 10 లెవెల్ బ్రేకింగ్ సిస్టమ్, మల్టీ రైడ్ మోడ్లు, ట్రాక్షన్ కంట్రోల్ వంటి ఫీచర్లు యువత అమితంగా ఇష్టపడతారు. అల్ట్రావైలెట్ ఎఫ్-77 బైక్ 10.3 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తుంది. అలాగే ఈ బైక్ 30 కేడబ్ల్యూ ఎలక్ట్రిక్ మోటార్‌తో రావడం వల్ల అల్ట్రావైలెట్ ఎఫ్-77 బైక్‌ను ఒక్కసారి ఛార్జ్ చేస్తే గరిష్టంగా 323 కిలోమీటర్ల పరిధిని అందిస్తుంది. అలాగే ఈ బైక్ గరిష్టంగా 155 కిలో మీటర్ల వేగంతో దూసుకుపోతుంది. అల్ట్రావైలెట్ ఎఫ్-77 సూపర్ స్ట్రీట్ బైక్ మ్యాక్-2 మాదిరిగానే సస్పెన్షన్ డ్యూటీ కోసం అప్ సైడ్ ఫ్రంట్ ఫోర్క్స్, మోనోషాక్ అబ్జార్బర్‌తో వస్తుంది అలాగే బ్రేకింగ్ విషయానికి వస్తే ఈ బైక్ ముందు, వెనుక టైర్స్ డిస్క్ బ్రేక్ కంట్రోల్‌తో వస్తుంది.

### భారీ నష్టాలతో మొదలైన స్టాక్ మార్కెట్లు.. టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే..

అంతర్జాతీయ మార్కెట్లలో బలహీన సంకేతాలు, శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ నేపథ్యంలో దేశీయ సూచీలు సోమవారం ఉదయం భారీ నష్టాలతో ప్రారంభమయ్యాయి. ఈ వారంలో 5,6 తేదీలలో ఆర్బీఐ ద్రవ్యపరపతి మీటింగ్ జరగనుంది. కీలక వడ్డీ రేట్లను 0.25 శాతం తగ్గించవచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. ఆదాయపు పన్ను తగ్గింపు కారణంగా ఏఫ్ఎమ్‌సీజీ, బడ్జెట్ కేటాయింపుల వల్ల వ్యవసాయ ఆధారిత స్టాక్స్ మాత్రమే లాభాల్లో కొనసాగుతున్నాయి. శనివారం ముగింపు (77, 505)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం 500 పాయింట్లకు పైగా నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో దాదాపు 750 పాయింట్లు కోల్పోయి 76, 756 వద్ద కనిష్టానికి చేరుకుంది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో 672 పాయింట్లు కోల్పోయి 76, 833 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదులుతోంది. ప్రస్తుతం 239 పాయింట్ల నష్టంతో 23, 243 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో పీఐ ఇండస్ట్రీస్, నైకా, యూపీఎల్, టీవీఎస్ మోటార్స్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. హుడ్కో, మదర్సన్, సైమన్స్, భారత్ ఎలక్ట్రానిక్స్ షేర్లు భారీ నష్టాల్లో ఉన్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 725 పాయింట్ల నష్టాంతో కొనసాగుతోంది. బ్యాంక్ నిఫ్టీ 479 పాయింట్ల నష్టంతో ఉంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ ప్రస్తుతానికి 87.16గా ఉంది.

## ఈవీ రంగానికి బడ్జెట్ బూస్ట్..

# భారీగా తగ్గనున్న ధరలు



ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల తయారీకి కీలకమైన ఖనిజాలపై ప్రాథమిక కస్టమ్స్ డ్యూటీ (బీసీడీ)ని తొలగించాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించడంతో ఎలక్ట్రిక్ వాహనాలు మరింత సరసమైన ధరకు అందుబాటులోకి రానున్నాయి. లిథియం-అయాన్ బ్యాటరీలు, సంబంధిత రంగాల స్థానిక తయారీని పెంచడానికే కేంద్ర ప్రభుత్వం ఇలాంటి కీలకమైన చర్యలను తీసుకుంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలో కోబాల్ట్ పౌడర్, లిథియం-అయాన్ బ్యాటరీ వ్యర్థాలు, స్క్రాప్, సీసం, జింక్ మరియు ఇతర పన్నెండు కీలకమైన ఖనిజాల పై బీసీడీ నుంచి పూర్తి మినహాయింపును ప్రకటించారు. అంతేకాకుండా అవసరమైన బ్యాటరీ ఉత్పత్తి పరికరాలపై దిగుమతి సుంకాలను తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. కేంద్రం తాజా నిర్ణయంతో బ్యాటరీ తయారీ ఖర్చులు తగ్గి ఎలక్ట్రిక్ వాహనాలు మరింత తక్కువ ధరకే వినియోగదారులకు అందుతాయని నిపుణులు భావిస్తున్నారు. భారతదేశంలో బ్యాటరీలు, బ్యాటరీ సెల్లను ఉత్పత్తి చేయడంలో చురుకుగా పనిచేస్తున్న టాటా మోటార్స్, ఓలా ఎలక్ట్రిక్, లాగ్9 మెటీరియల్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి వాటితో స్థానిక ఉత్పత్తిదారులకు కేంద్రం చర్యలు మరింత ప్రోత్సాహకంగా మారనున్నాయి. భారతదేశంలో బ్యాటరీలకు ప్రధాన సరఫరాదారులుగా కొనసాగుతున్న చైనా, దక్షిణ కొరియాతో సహా ఇతర మార్కెట్లపై ఆధారపడడాన్ని తగ్గించడానికి స్థానిక తయారీ ఊతం ఇవ్వడానికి కేంద్రం ఈ చర్యలు తీసుకుందని నిపుణులు చెబుతున్నారు. భారతదేశానికి సంబంధించిన బ్యాటరీ రీసైక్లింగ్, తయారీ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి బడ్జెట్ 2025 కీలకంగా మారుతుందని వివరిస్తున్నారు. బ్యాటరీ రీసైక్లింగ్, ఈవీ సరఫరా విషయాల్లో పెట్టుబడిని పెంపొందించడంతో పాటు ఈవీ మొబైల్ బ్యాటరీల తయారీ పెరుగుతుందని తద్వారా స్థానికులకు ఉద్యోగాలు కూడా లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈవీ బ్యాటరీ రంగం ప్రధానంగా పన్ను మినహాయింపు నుంచి ప్రయోజనం పొందుతుంది. ముఖ్యంగా కేంద్రం చర్యల కారణంగా ఎలక్ట్రిక్ వాహనాలను మరింత సరసమైనవిగా మారతాయి. ముఖ్యంగా ముడి చమురు దిగుమతులు, టెయిల్ పైప్ ఉద్గారాలను తగ్గించడానికి ఎలక్ట్రిక్ వాహనాలను ప్రజలు కొనుగోలు చేసేలా చేయడానికి కీలక అడుగు అని నిపుణులు భావిస్తున్నారు. 2030 నాటికి దేశంలో మొత్తం వాహన విక్రయాల్లో 30 శాతం ఈవీ ఉండాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## డాలర్‌తో పోలిస్తే ఆల్ టైం కనిష్టానికి రూపాయి



అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల పలు దేశాలపై సుంకాల విధింపు నిర్ణయాల కారణంగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య యుద్ధం ఆందోళనలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే భారత స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో 2025 ఫిబ్రవరి 3న భారత రూపాయి డాలర్‌తో పోలిస్తే 87.29కి పతనమైంది. ఈ క్రమంలో అత్యంత కనిష్ట స్థాయికి చేరుకుంది. ట్రంప్ అధిక సుంకాల విధింపులు, అమెరికా డాలర్‌కు ఉన్న అధిక డిమాండ్ వల్ల ఇది జరిగిందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

**ట్రంప్ బెదిరింపులు..**

ట్రంప్ సుంకాల బెదిరింపులు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల కరెన్సీలను ప్రభావితం చేశాయి. దీంతో డాలర్‌కు పెరిగిన డిమాండ్ కారణంగా రూపాయి మరింత పతనమైంది. ముఖ్యంగా చమురు దిగుమతులు, డాలర్ క్రయవిక్రయాల నేపథ్యంలో అమెరికా డాలర్ సూచిక వృద్ధి చెందడం వల్ల భారత రూపాయి మరింత బలహీనంగా మారింది. రూపాయి విలువ 87.29 వద్ద ప్రారంభమైంది. ఇది శుక్రవారం ముగింపుతో పోలిస్తే 67 పైసలు తగ్గింది. ఇక డాలర్ విషయానికి వస్తే ఇండెక్స్ 109.77 వద్ద ట్రేడవుతోంది, ఇది గతంతో పోలిస్తే 1.30 శాతం పెరిగింది.

**ఇతర దేశాల కరెన్సీలు కూడా..**

ఈ పరిణామాలు యూరో, యెన్, ఇతర ఆసియా కరెన్సీలపై కూడా ప్రభావం చూపించాయి. యూరో 1.0224, 1.2261, జపాన్ యెన్ 155.54కి పడిపోయాయి. ఈ సమయంలో బ్రెంట్ క్రూడ్ చమురు ధరలు 0.71 శాతం పెరిగి 76.21కి చేరుకున్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా చమురు మార్కెట్‌లో మరిన్ని మార్పులను సూచిస్తుంది. దీంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కెనడా, మెక్సికో, చైనాపై సుంకాలు విధించి, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాల్లో ఉద్రిక్తతను సృష్టించారని నిపుణులు చెబుతున్నారు.

**ఈ సుంకాల విషయంలో..**

ఇప్పటికే కెనడా, మెక్సికో తమపై విధించిన సుంకాలకు ప్రతీకారంగా సమాధానమిచ్చే ప్రయత్నాలు చేశాయి. అయినప్పటికీ ఈ పరిస్థితులు ప్రపంచ ఆర్థిక మార్కెట్లలో అనిశ్చితిని పెంచి, భారత రూపాయిపై ఒత్తిడి తెచ్చాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ నిర్ణయాల విషయంలో వెనక్కి తగ్గుతారా లేదా ఇలాగే కొనసాగిస్తారా లేదా అనేది చూడాలి. ఇలాగే కొనసాగితే ప్రపంచ మార్కెట్లకు ఇబ్బంది తప్పదని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఒక్క ఇన్నింగ్స్‌తో 8 క్రేజీ రికార్డులు..

# అభిషేక్ అన్నింటా అసాధ్యుడే



రికార్డులు ఉన్నవి బ్రేక్ చేయడానికేనని కొందరు ఆటగాళ్లు నిరూపిస్తుంటారు. అద్భుతమైన ఆటతో పాత రికార్డులకు పాతర వేసి సరికొత్త చరిత్రకు నాంది పలుకుతారు. టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ అదే పని చేశాడు. ఇంగ్లండ్‌తో ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన ఆఖరి టీ20లో 54 బంతుల్లో 135 పరుగుల విధ్వంసక బ్యాటింగ్‌తో హోరెత్తించాడీ కుర్రాడు. ఇంగ్లండ్ బౌలర్లను ఊచకోత కోశాడు. 7 బౌండరీలు, 13 సిక్సులతో మెరుపులా వాళ్ల మీద విరుచుకుపడ్డాడు. ఒకే ఒక్క ఇన్నింగ్స్‌తో 8 అన్‌బ్రేకబుల్ రికార్డ్సును అతడు బద్దలుకొట్టాడు. అవేంటో ఇప్పుడు చూద్దాం.. టీ20 క్రికెట్‌లో టీమిండియా తరఫున అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన బ్యాటర్‌గా అభిషేక్ చరిత్ర సృష్టించాడు. నిన్నటి మ్యాచ్‌లో 135 పరుగులు చేశాడీ ఓపెనర్. పొట్టి ఫార్మాట్‌లో భారత్ తరఫున ఓ బ్యాటర్ ఇన్ని పరుగులు ఎప్పుడూ చేయలేదు. ఈ లిస్ట్‌లో మరో యంగ్ క్రికెటర్ శుబ్‌మన్ గిల్ (63 బంతుల్లో 126 నాటౌట్) రెండో స్థానంలో ఉన్నాడు. 2023, ఫిబ్రవరి 1వ తేదీన న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో గిల్ ఈ స్కోరు బాదాడు. ఈ లిస్ట్‌లో రుతురాజ్ గైక్వాడ్ (123 నాటౌట్), విరాట్ కోహ్లీ (122 నాటౌట్), రోహిత్ శర్మ (121 నాటౌట్) వరుసగా మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో ఉన్నారు. టీ20 క్రికెట్‌లో భారత్ తరఫున అత్యంత వేగంగా సెంచరీ బాదిన రెండో బ్యాటర్‌గా అభిషేక్ (37 బంతుల్లో) నిలిచాడు. ఈ లిస్ట్‌లో రోహిత్ శర్మ (35 బంతుల్లో) టాప్‌లో ఉన్నాడు.

**గురువు తర్వాత శిష్యుడే!**

పొట్టి ఫార్మాట్‌లో అత్యంత తక్కువ బంతుల్లో హాఫ్ సెంచరీ బాదిన టీమిండియా ఆటగాళ్ల జాబితాలోనూ అభిషేక్ స్థానం దక్కించుకున్నాడు. ఈ లిస్ట్‌లో అతడి గురువు యువరాజ్ సింగ్ (12 బంతుల్లో) అగ్రస్థానంలో ఉన్నాడు. శిష్యుడు అభిషేక్ నిన్నటి మ్యాచ్‌లో 17 బంతుల్లో అర్ధ శతకం మార్క్‌ను చేరుకొని ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీస్ లిస్ట్‌లో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.

**ఫాస్టెస్ట్ హండ్రెడ్స్**

టీ20 క్రికెట్‌లో అత్యంత వేగంగా 100 పరుగుల మార్క్‌ను చేరుకున్న ఆటగాళ్ల జాబితాలో ఓవరాల్‌గా మూడో స్థానంలో నిలిచాడు అభిషేక్. డేవిడ్ మిల్లర్ (35 బంతుల్లో), రోహిత్ శర్మ (35 బంతుల్లో) వరుసగా ఒకటి, రెండు స్థానాల్లో ఉన్నారు. అభిషేక్ (37 బంతుల్లో) థర్డ్ ప్లేస్‌లో నిలిచాడు.

**సిక్సర్ కింగ్**

టీ20 క్రికెట్‌లో ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సులు బాదిన భారత బ్యాటర్‌గానూ అభిషేక్ చరిత్ర సృష్టించాడు. ఇంగ్లండ్‌తో ఆఖరి టీ20లో అతడు 13 సిక్సులు కొట్టాడు. అతడి తర్వాతి స్థానంలో రోహిత్ ఉన్నాడు. నిన్నటి మ్యాచ్‌లో 10.1 ఓవర్‌లో సెంచరీ మార్క్‌ను చేరుకున్నాడు అభిషేక్. దీంతో అతి తక్కువ ఓవర్లలో శతకం మార్క్‌ను అందుకున్న ఆటగాడిగానూ నిలిచాడు.

**పార్ట్‌నర్‌షిప్‌లోనూ రికార్డే!**

ఇంగ్లండ్‌తో టీ20లో తిలక్ వర్మతో కలసి రెండో వికెట్‌కు ఏకంగా 115 పరుగుల భారీ భాగస్వామ్యం నమోదు చేశాడు అభిషేక్. 16.04 రన్‌రేట్‌తో ఈ జోడీ పరుగులు చేసింది. పొట్టి క్రికెట్‌లో భారత్ తరఫున హయ్యెస్ట్ రన్‌రేట్‌తో పరుగులు చేసిన జోడీగా తిలక్‌తో కలసి అభిషేక్ మరో రికార్డు క్రియేట్ చేశాడు.

కోహ్లీ సరసన అభిషేక్!

నిన్నటి మ్యాచ్‌లో అభిషేక్ స్కోరు 135. అదే ఇంగ్లండ్ టీమ్ స్కోరు 97. ప్రత్యర్థి జట్టులోని మొత్తం 11 మంది బ్యాటింగ్ చేసినా అభిషేక్ స్కోరుకు దరిదాపుల్లోకి రాలేదు. టీ20 క్రికెట్‌లో ఓ ఇన్నింగ్స్‌లో ఒక భారత బ్యాటర్ చేసిన స్కోరు కంటే అవతలి జట్టు తక్కువ స్కోరు చేయడం ఇది నాలుగోసారి. గతంలో విరాట్ కోహ్లీ, శుబ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్ విషయంలో ఇలాగే జరిగింది.

### ఇకపై 4 రోజుల టెస్ట్‌లే.. వన్డే, టీ20 రూల్స్‌తో మరింత మజా..



ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25 సీజన్ తర్వాత, కీలక మార్పులు జరగనున్నాయి. నాలుగు రోజుల టెస్టు మ్యాచ్‌లు, కొత్త ఫార్మాట్‌లు చర్చనీయాంశంగా ఉన్నాయి. ఐదు రోజుల టెస్టులు యాషెస్ వంటి ప్రధాన సిరీస్‌లకు మాత్రమే పరిమితం కావొచ్చు అని తెలుస్తోంది. ఈ మార్పులు టెస్ట్ క్రికెట్‌ను మరింత ఉత్కంఠభరితంగా మార్చే అవకాశం ఉందని అంటున్నారు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25 ??చివరి దశలో ఉంది. జూన్ 11న ఆస్ట్రేలియా-దక్షిణాఫ్రికా జట్ల మధ్య టైటిల్ పోరు జరగనుంది. అయితే, దీనికి ముందు, అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ కొత్త సీజన్ కోసం రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేయడం ప్రారంభించింది. వన్డే, టీ20 లాంటి ఉత్కంఠ ఇప్పుడు టెస్టు క్రికెట్‌లోనూ కనిపిస్తోంది. ఒక నివేదిక ప్రకారం, టెస్ట్ క్రికెట్‌లో కీలక మార్పును చూడొచ్చు. దీని కారణంగా తదుపరి సీజన్ ఉత్కంఠ గరిష్టంగా ఉంటుంది. పూర్తి 5 రోజుల పాటు టెస్ట్ మ్యాచ్ జరగదని తెలుస్తోంది. ఈసీబీ అధ్యక్షుడు జైషాతో భేటీ: ది టెలిగ్రాఫ్ నివేదిక ప్రకారం, జులైలో కొనసాగుతున్న సైకిల్ ముగిసిన తర్వాత, భారత జట్టు ఇంగ్లాండ్ పర్యటనకు ముందు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ లో కీలక మార్పులు చేయబోతున్నారు. నివేదిక ప్రకారం, ఇంగ్లాండ్ వేల్స్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ రిచర్డ్ థాంప్సన్ ఈ చొరవను తీసుకున్నారని తెలుస్తోంది. ఛాంపియన్‌షిప్ భవిష్యత్తుపై చర్చించేందుకు థాంప్సన్ ఇటీవల ఐసీసీ అధ్యక్షుడు జై షాను కలిశారు. తదుపరి సీజన్ జూన్ 20న హెడ్డింగ్లీలో జరిగే ఇంగ్లండ్-భారత్ టెస్ట్‌తో ప్రారంభమవుతుంది. దానికంటే ముందే పలు కీలక నిర్ణయాలు ఖరారు చేయవచ్చు అని తెలుస్తోంది. థాంప్సన్ ఏం చెప్పాడంటే? థాంప్సన్ మాట్లాడుతూ, 'ప్రస్తుత రూల్స్ సరిగ్గా పనిచేయడం లేదని పూర్తిగా అర్థమైంది. మేం మెరుగైన పోటీని కనుగొనాలని చూస్తున్నాం. కానీ, ఈ దశలో ఎటువంటి సిఫార్సులు వెలువడలేదు. దీనిపై ఐదు నెలల సమయం ఉంది.

## స్పోర్ట్స్

### రాత్రంతా విరాట్ ఇంటిముందు ఇద్దరు యువకులు! కోహ్లీ వాళ్ళని ఏం చేశాడంటే?



ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులకు విరాట్ కోహ్లీ అంటే ఒక ప్రత్యేకమైన అభిమానం ఉంటుంది. కేవలం గ్రౌండ్‌లో కాదు, వ్యక్తిగత జీవితంలో కూడా తన మంచితనంతో అభిమానుల గుండెల్లో స్థానం సంపాదించుకున్నాడు. కోహ్లీ తాజాగా మరోసారి తన నిస్వార్థ ప్రేమను చాటుకున్నాడు. రాత్రంతా చలిలో తన కోసం ఎదురు చూసిన అభిమానులకు అతడు ఇచ్చిన గిఫ్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తాజాగా విరాట్ కోహ్లీ తన సొంత ఊరు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో దేశవాళీ క్రికెట్ రంజీ మ్యాచ్‌లో పాల్గొన్నాడు. అతడి ఆట అంచనాలకు తగ్గట్టుగా లేకపోయినా, కోహ్లీని చూడటానికి అభిమానులు భారీ సంఖ్యలో స్టేడియానికి తరలివచ్చారు. అంచనా ప్రకారం, దాదాపు 16 వేల మంది ఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు. మ్యాచ్ అనంతరం స్టేడియంలో ఉన్న ఫ్యాన్స్‌కు ఆటోగ్రాఫ్‌లు ఇస్తూ, కొంతమందితో ఫోటోలు కూడా తీసుకున్నాడు. ఆ తర్వాత కోహ్లీ తన నివాసానికి వెళ్లిపోయాడు. అయితే ఇద్దరు యువకులు మాత్రం విరాట్ కోహ్లీని దగ్గరగా కలవాలని ఆశించి, అతడి నివాసం దగ్గర రాత్రంతా చలిలోనే వేచి ఉండిపోయారు. వీరి గురించి సమాచారం తెలుసుకున్న కోహ్లీ తానే స్వయంగా ఇంటి తలుపులు తెరిచి వారిని తన ఇంటికి ఆహ్వానించాడు. కేవలం కలవడం మాత్రమే కాకుండా, వారితో ముచ్చటిస్తూ, ఆటోగ్రాఫ్ ఇచ్చి, మరింత ప్రత్యేకమైన జ్ఞాపకాలను అందించాడు.

**ఫ్యాన్స్‌కు మర్చిపోలేని అనుభూతి**

విరాట్ ఫ్యాన్స్‌ను తన ఇంటికి పిలిచి మాట్లాడటం, ఆటోగ్రాఫ్ ఇవ్వడం చూసి నెటిజన్లు అతడి గొప్ప మనసుపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఈ అపూర్వమైన క్షణాలకు సంబంధించిన ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. కోహ్లీ ఇచ్చిన ఆశ్చర్యకరమైన గిఫ్ట్‌తో ఆ అభిమానులు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. విరాట్ కోహ్లీ కేవలం గ్రేట్ ప్లేయర్ మాత్రమే కాదు, గొప్ప హృదయమున్న వ్యక్తి అని మరోసారి నిరూపించుకున్నాడు! ఈ ఘటన మరోసారి అతడి వ్యక్తిత్వాన్ని బయటపెట్టింది. సాధారణంగా అంతటి క్రికెట్ లెజెండ్ అయిన వ్యక్తి తన ఫ్యాన్స్ కోసం ప్రత్యేకంగా సమయం కేటాయించడం చాలా అరుదైన విషయం. కానీ కోహ్లీ మాత్రం తన అభిమానం చూపించే ప్రతి ఒక్కరికీ విలువ ఇస్తాడు. అతడి ఈ జెస్టర్ సోషల్ మీడియాలో అందరినీ విపరీతంగా ఆకట్టుకుంటోంది. అభిమానులను గౌరవించే అతడి స్వభావమే విరాట్‌ను అభిమానుల మనసుల్లో చిరస్థాయిగా నిలిపేస్తుంది!

# సరికొత్త రికార్డ్స్ సృష్టించిన వెంకీమామ..

## భారీ మైల్డ్ స్టోన్ దాటేసిన సంక్రాంతికి వస్తున్నాం

విక్టరీ వెంకటేశ్ హీరోగా నటించిన లేటేస్ట్ మూవీ సంక్రాంతికి వస్తున్నాం. డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో విడుదలైంది. మొదటి రోజే భారీ విజయాన్ని అందుకున్న ఈ సినిమా ఇప్పటికీ బాక్సాఫీస్ ను షేక్ చేస్తుంది. అడియన్స్ ఊహలకు మించి సూపర్ హిట్ టాక్ తో దూసుకుపోతుంది. ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా వచ్చిన ఈ సినిమాలో వెంకటేశ్ జోడిగా ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా నటించారు. ఇప్పటికే వెంకీమామ కెరీర్ లోనే హాయ్యేస్ట్ కలెక్షన్స్ రాబట్టిన సినిమాగా సంక్రాంతికి వస్తున్నాం నిలిచిపోయింది. తాజాగా ఈ సినిమా భారీ మైల్ స్టోరీ దాటింది. దీంతో ఇప్పటివరకు సంక్రాంతి బరిలో నిలిచిన హీరోలలో వెంకటేశ్ రికార్డ్ సృష్టించారు. తాజాగా సంక్రాంతికి వస్తున్నాం సినిమా రూ.300 కోట్ల క్లబ్ లోకి అడుగుపెట్టేసింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా రూ.303 కోట్ల గ్రాస్ రాబట్టిందని చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటించింది. రీజనల్ చిత్రాల్లో ఆల్ టైమ్ ఇండస్ట్రీ హిట్ అంటూ పేర్కొంది. 20 రోజుల్లోనే దాదాపు రూ.303 కోట్లు సాధించి బాక్సాఫీస్ షేక్ చేసింది ఈ మూవీ. కేవలం రూ.50 కోట్ల లోపు బడ్జెట్ తోనే రూపొందించిన ఈ సినిమా.. అందరి అంచనాలను తలకిందులు చేస్తూ భారీ వసూళ్లు కొల్లగొట్టేసింది.

**మిర్చి సినిమా బ్యూటీ గుర్తుందా.. ?**

ఇదిలా ఉంటే.. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో అటు మేకర్స్.. ఇటు డిస్ట్రిబ్యూటర్లకు సైతం లాభాలు వచ్చినట్లుగా తెలుస్తోంది. ఇటీవలే డిస్ట్రిబ్యూటర్స్ ప్రెస్ మీట్ సైతం నిర్వహించారు. ఈ చిత్రంతో భారీ లాభాలను గడించామని వెల్లడించారు. ఈ వేడుకలో నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ సైతం పాల్గొన్నారు.



### పెళ్లి తరువాత
## ఫస్ట్ ప్రాజెక్ట్ స్టార్ట్ చేసిన మెగా కోడలు

మెగా హీరో వరుణ్ తేజ్ అందాల భామ లావణ్య త్రిపాఠిని ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. హీరోయిన్ లావణ్య అందాల రాక్షసి సినిమాతో హీరోయిన్ గా అడుగుపెట్టింది. హనురాఘవపుడి దర్శకత్వం వహించిన ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమాలో లావణ్య తన అందం, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది.ఇక ఈ సినిమా తర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది ఈ చిన్నది. కానీ అనుకున్నంత గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. ఇక ఈ అమ్మడు మెగా హీరో వరుణ్ తేజ్ ను ప్రేమించి పెళ్లాడింది. ఈ ఇద్దరూ కలిసి మిస్టర్, అంతరిక్షం సినిమాలు చేశారు. మిస్టర్ సినిమా సమయంలో ఈ ఇద్దరూ ప్రేమలో పడ్డారు. చాలా కాలం ఈ ఇద్దరూ తమ ప్రేమను సీక్రెట్ గా ఉంచారు. ఎంగేజ్ మెంట్ కూడా సైలెంట్ గానే చేసుకున్నారు. అలాగే పెళ్లి కూడా విదేశంలో చేసుకున్నారు. ఆ తర్వాత సుమారు ఏడాదిపాటు సినిమాలకు గ్యాప్ ఇచ్చింది లావణ్య. అయితే ఈ చిన్నది సినిమాలకు గుడ్ బై చెప్పేసిందని అంతా అనుకున్నారు. కానీ ఇప్పుడు పెళ్లి తర్వాత తొలి సినిమాను అనౌన్స్ చేసింది. లావణ్య ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న సినిమా 'సతీ లీలావతి'. దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాల సంయుక్త నిర్మాణ సారథ్యంలో ప్రొడక్షన్ నెం.1గా ఈ సినిమా రూపొందనుంది. తాజాగా ఈ సినిమా పూజాకార్యక్రమాలతో మొదలైంది. ఈ సినిమాకు తాతినేని సత్య దర్శకత్వం వహిస్తున్నారు. గతంలో ఆయన భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్(శివ మనసులో శృతి) వంటి సినిమాలను తెరకెక్కించాడు. ఈ సినిమాలో లావణ్యకు జోడిగా దేవ్ మోహన్ నటిస్తున్నాడు. ఈ సినిమా రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కుతుంది. మరి ఈ సినిమా లావణ్యకు ఎలాంటి హిట్ ఇస్తుందో చూడాలి.



## నేను సినిమాల్లోకి రావడానికి కారణం ఆమె..


### నిధి అగర్వాల్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

అందాల భామ నిధి అగర్వాల్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చిన ఈ చిన్నది ఇప్పుడు తెలుగులో క్రేజీ ఆఫర్స్ ఆ అందుకుంటుంది. యంగ్ హీరోలతో మొదలు పెట్టి ఇప్పుడు స్టార్ హీరోలతో సినిమాలు చేసే రేంజ్ కు ఎదిగింది ఈ వయ్యారి భామ. నాగ చైతన్య నటించిన సవ్యసాచి సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది.తొలి సినిమా ఫ్లాప్ అయినా కూడా ఈ అమ్మడు మంచి మార్కులు కొట్టేసింది. ఆతర్వాత అక్కినేని హీరో అఖిల్ సరసన సినిమా చేసింది. అఖిల్ నటించిన మిస్టర్ మజ్ను సినిమాలో నటించింది. ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో సక్సెస్ అవ్వలేదు. వరుస ఫ్లాప్స్ పలకరిస్తున్న సమయంలోనే పూరి సినిమాలో ఛాన్స్ అందుకుంది. పూరిజగన్నాథ్ దర్శకత్వలో తెరకెక్కిన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. ఈ సినిమా లో నటనతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది ఈ వయ్యారి. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ అభిమానులను కవ్వించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తర్వాత క్రేజీ ఆఫర్స్ అందుకుంది. ఇక ఇప్పుడు ప్రభాస్ రాజా సాబ్, పవన్ కళ్యాణ్ హరిహరవీరమల్లు సినిమాలో నటిస్తుంది. ఈ రెండు సినిమాల షూటింగ్స్ శరవేగంగా జరుగుతున్నాయి. ఈ రెండు సినిమాల షూటింగ్స్ లో బిజీగా గడుపుతున్న ఈ అమ్మడు తాజాగా చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ బీగా మారాయి. నిధి అగర్వాల్ అంత ఈజీగా హీరోయిన్ అవ్వలేదు. ఎన్నో కష్టాలు భరించింది ఈ అమ్మడు. మొదటి సినిమా సమయంలో దాదాపు రెండేళ్లు సినిమా ఆఫీసుల చుట్టూ తిరిగిందట. తన కష్టాల గురించి ఓ ఇంటర్వ్యూలో నిధి అగర్వాల్ మాట్లాడుతూ.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె చూసి తాను కూడా సినిమాల్లోకి రావాలనుకున్నా.. ఆమెను ఇన్స్పిరేషన్‌గాతీసుకున్నా.. మొదట్లో ఇంట్లో ఒప్పుకోలేదు. ఆతర్వాత నన్ను ఎంకరేజ్ చేశారు. దాదాపు రెండేళ్ల పాటు ఆఫీసుల చుట్టూ తిరిగాను. ఆఫీసుల చుట్టూ తిప్పించుకొని ఆతర్వాత అవకాశం లేదు అంటూ పంపించేశారు. మైఖేల్ మున్నా సినిమా ఆడిషన్‌కి వెళ్తే దాదాపు 300 మందిలో అదృష్టం బాగుండి నేను సెలక్ట్ అయ్యాను.



## చూస్తున్నంత సేపూ కన్నీళ్లు వచ్చాయి

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన ఆవరసం లేదు. ఇండియన్ షేక్ చేసింది ఈ సినిమా. ఇండియన్ మూవీ మూవీస్ రికార్డ్స్ ను బ్రేక్ చేసింది ఈ సినిమా ఏకంగా రూ . 18వందల కోట్లకు పైగా వసూల్ చేసింది పుష్ప 2. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో రష్మిక మందన్న హీరోయిన్ గా నటించింది. గతంలో వచ్చిన పుష్ప సినిమా మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. పుష్ప భారీ విజయం సాధించడంతో పుష్ప 2 పై భారీ ఆ అంచనాలు క్రియేట్ అయ్యేయి ఊహించినట్టే పుష్ప 2 సినిమా విడుదలై సంచలనం సృష్టించింది. థియేటర్స్ లో దుమ్మురేపిన పుష్ప 2 సినిమ ఇప్పుడు ఓటీటీలో అదరగొడుతుంది. పుష్ప 2 సినిమాకు సంక్రాంతి కానుకగా రీ లోడెడ్ వర్షన్ ను విడుదల చేశారు. కొన్ని సీన్స్ యాడ్ చేసి రీలోడెడ్ వర్షన్ ను రిలీజ్ చేశారు. ఇక ఇప్పుడు ఓటీటీలో కూడా పుష్ప 2 రీ లోడెడ్ వర్షన్ రిలీజ్ అయ్యింది. పుష్ప 2 సినిమాలో అల్లు అర్జున్ నటన పై అభిమానులతో పాటు సినీ ప్రముఖులు కూడా ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా అల్లు అర్జున్ సోదరుడు, నటుడు శిరీష్ కూడా పుష్ప 2 సినిమా పై స్పందించాడు. సోషల్ మీడియాలో ఆసక్తికర పోస్ట్ షేర్ చేయాడు శిరీష్. పుష్ప 2 సినిమాను ఓటీటీలో చూసి తన అభిప్రాయాన్ని పంచుకున్నాడు శిరీష్. థియేట్రికల్ వెర్షన్ లో మిస్సయిన లింక్స్ అన్నిటినీ కవర్ చేసారని శిరీష్ చెప్పుకొచ్చాడు. 'పుష్ప 2' క్లైమాక్స్ లో పుష్పరాజ్ తన ఇద్దరు సోదరులను పట్టుకొని ఏడుస్తున్న సన్నివేశాన్ని ఫోటో తీసి అల్లు శిరీష్ ఇన్స్టా స్టోరీలో పోస్ట్ చేశాడు. దాని కింద "రీలోడెడ్ వెర్షన్ చాలా హై ఇచ్చింది. సినిమా చివరి వరకూ కన్నీళ్లు వచ్చాయి. థియేట్రికల్ వెర్షన్ లో మిస్



## ఓటీటీలోకి వచ్చిన తర్వాత థియేటర్స్‌లోకి సిద్దు సినిమా



స్టార్ బాయ్ సిద్దూజొన్నల గడ్డ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైనప్ చేసి ఆయా షూటింగ్స్ తో జోరుమీదున్నాడు. సిద్దు నటించిన డీజే టిల్లు , టిల్లు స్క్వేర్ సినిమాలు భారీ హిట్స్ గా నిలిచాయి. దాంతో సిద్దు పేరు మారుమ్రోగింది. అంతే కాదు యూత్ లో సిద్దు క్రేజ్ విపరీతంగా పెరిగింది. సిద్దు త్వరలోనే జాక్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఈ సినిమాలో హీరోయిన్ గా బేబీ బ్యూటీ వైష్ణవి చైతన్య హీరోయిన్ గా నటిస్తుంది. ఇదిలా ఉంటే డీజే టిల్లు సినిమా కంటే ముందు సిద్దు కొన్ని సినిమాలో చిన్న చిన్న పాత్రలు చేశాడు. అలాగే హీరోగానూ కొన్ని సినిమాలు చేశాడు. కానీ ఆ సినిమాలు ఈ యంగ్ హీరోకి అంతగా గుర్తింపు తీసుకురాలేదు. లైఫ్ బిఫోర్ వెడ్డింగ్ అనే సినిమాతో సిద్దు హీరోగా పరిచయం అయ్యాడు. బాయ్ మీట్స్ గర్ల్, గుంటూర్ టాకీస్, కృష్ణ అండ్ హిజ్ లీలా, మా వింత గాథ వినుమా వంటి సినిమాల్లో నటించాడు. ఇక ఇప్పుడు ఈ సినిమాల్లో ఓ సినిమా రీ రిలీజ్ కు రెడీ అవుతుంది. సినిమాఓటీటీలోకి వచ్చిన ఐదేళ్ల తర్వాత థియేటర్స్ లో పలకరించడానికి వస్తుంది. ఆ సినిమానే కృష్ణ అండ్ హిజ్ లీలా. ఈ సినిమా ఆసక్తికర కథతో తెరకెక్కింది. ఈ చిత్రాన్ని రవికాంత్ పేరేపు దర్శకత్వం వహించగా సురేశ్ ప్రొడక్షన్స్, వయాకామ్ 18 స్టూడియోస్, సంజయ్ రెడ్డి సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమాలో శ్రద్దా శ్రీనాథ్, షాలిని వడ్నికట్టి, సీరత్ కపూర్ హీరోయిన్స్ గా నటించారు. ఈ సినిమా అందమైన ప్రేమ కథగా తెరకెక్కింది. ఈ చిత్రానికి శ్రీ చరణ్ పాకాల సంగీతం అందించాడు. కాగా ఈ సినిమా కరోనా కారణంగా లాక్ డౌన్ ప్రకటించడంతో 'ఆహా' ఓటీటీలో 2020, జూలై 4న డైరెక్ట్ గా విడులైంది. ఇక ఇప్పుడు ఈ సినిమాను థియేటర్స్ లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇట్స్ కాంప్లికేటెడ్ అనే పేరుతో ఈ సినిమాను విడుదల చేయనున్నారు. ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవం పురస్కరించుకొని ఈ సినిమాను థియేటర్స్ లో విడుదల చేయనున్నారు.